అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :264 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 02 - ఏప్రిల్ - 2026

## పెరగనున్న ఎండల తీవ్రత - వ్యవసాయం, ఆరోగ్యం, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం



దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం

తెలుగు రాష్ట్రాల్లో 45 డిగ్రీల సెల్సియస్ దాటేందుకు ఛాన్స్

హెచ్చరించిన భారత వాతావరణ శాఖ

వేసవి తీవ్రతతో వ్యవసాయం, ఆరోగ్యం, జీవనోపాధిపై ప్రభావం

అమరావతి : రాష్ట్రంలో వేసవి ఆరంభంలోనే ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. 34 నుంచి 38 డిగ్రీలకు పైగా నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని, ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉండే పరిస్థితులతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో ఈ కథనంలో తెలుసుకుందాం. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదు కానున్నాయి. మిగతా..2లో

## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా.. రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి



స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు.

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను ఇవాళ కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు మిగతా..2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కల్వకుంట్ల కవిత..



2

- ★ గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్..
- ★ ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కల్వకుంట్ల కవిత విమర్శించారు.
- ★ 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ..
- ★ మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు.

## అన్నం పెట్టిన కేసీఆర్ గురించి
# కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారు

- ▶▶ కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు.
- ▶▶ కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీలో ఉంటే కేసీఆర్, హరీశ్ రావుపై విమర్శలు ఎందుకు చేశారో చెప్పాలని అన్నారు.
- ▶▶ మైనింగ్ స్కాం మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.



వివరాలు 2లో..

అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను కాదని ఆయనకు టిక్కెట్ ఇచ్చారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గత ఎన్నికల్లో పోటీ చేసిన కడియం శ్రీహరిని తాము మీరు ఏ పార్టీలో ఉన్నారని సభలో అడిగితే తప్పేమిటని ప్రశ్నించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీలో ఉంటే కేసీఆర్, హరీశ్ రావుపై విమర్శలు ఎందుకు చేశారో చెప్పాలని అన్నారు. సభలో ఆయన కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల వద్ద కూర్చున్నారని, అందుకే అడిగామని వెల్లడించారు. అసలు ఆయన ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నారో చెప్పాలని నిలదీశారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు
# తెలంగాణ బీజేపీ మద్దతు

- ● లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది.
- ● చివరి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా 1200 మంది విద్యార్థులు ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు.

హైదరాబాద్: అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు తెలుపుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరావతి చట్టబద్ధతపై లోక్ సభలో చర్చ జరిగింది. లోక్ సభలో కేంద్ర హోంశాఖ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ ఏర్పడిందని ఆయన అన్నారు. కేంద్రంలోని కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో 1969లో కాంగ్రెస్ పార్టీ 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపిందని ఆరోపించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన



చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. చివరి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా 1200 మంది విద్యార్థులు ఆత్మార్పణ చేసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నేడు ఏడు ఎయిర్ పోర్టులు ఉన్నాయని, తెలంగాణలో కేవలం ఒకే ఒక్క విమానాశ్రయం ఉందని అన్నారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యమే కారణమని ఆరోపించారు. విభజన తర్వాత మిగతా..2లో

## విమాన ఇంధన ధరలు పాక్షికంగా పెంపు- సామాన్య ప్రయాణికుల కోసమే



2

★ కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో పౌర విమానయాన శాఖ సంయుక్త కార్యదర్శి వెల్లడి

ఢిల్లీ : దేశీయ విమాన ప్రయాణికులపై భారాన్ని తగ్గించేందుకు విమాన ఇంధన ధరలను పాక్షికంగానే పెంచేందుకు అనుమతించామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశీయ విమానయాన సంస్థలకు విమాన ఇంధన ధరల పెరుగుదలను 25 శాతానికే పరిమితం చేశామని తెలిపింది. బుధవారం కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో పౌర విమానయాన శాఖ సంయుక్త కార్యదర్శి అసంగ్బ చౌబా ఈవివరాలను చెప్పారు. దేశీయ విమానయాన సర్వీసుల నిర్వహణ వ్యయాలు పెరగకుండా నిలువరించేందుకే ఈ చర్యను చేపట్టామన్నారు. సామాన్యులకూ

## ఇది 'బీజేపీ లూట్ దివస్'- నిత్యావసరాల ధరలు
# పెరుగుతుండడంపై కాంగ్రెస్ ఫైర్

- ❖ ప్రజలు ఊరట కోరుకుంటుంటే, లూటీ చేస్తున్నారు
- ❖ దేశాన్ని దోపిడీ చేయడంపైనే మోదీ సర్కారు ఫోకస్
- ❖ టీ, తినుబండారాల రేట్లు కూడా పెరిగిపోయాయి
- ❖ 900కుపైగా ఔషధాల ధరలు పెరగబోతున్నాయి : కాంగ్రెస్

ఢిల్లీ : దేశంలో ఈరోజు నుంచి చాలా నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని, ఇది బీజేపీ లూట్ దివస్ అని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. భారత్ వ్యూహాత్మక, ఆర్థిక విధానాలను మోదీ సర్కారు సర్వ నాశనం



చేయబట్టే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ఈ సంక్షోభ కాలంలో దేశంలోని సామాన్యులు ఊరట కోసం ఎదురు చూస్తుంటే, బీజేపీ సర్కారు మాత్రం ప్రజలను లూటీ చేయడంపై, దేశాన్ని దోపిడీ చేయడంపై పూర్తి ఫోకస్ పెట్టిందని ఆయన మండిపడ్డారు. ఈమేరకు బుధవారం రోజు ఖర్గే ఒక ట్వీట్ చేశారు.

### పెరిగిన టీ, తినుబండారాల రేట్లు

"దేశ వ్యూహాత్మక, ఆర్థిక విధానాలను మోదీ సర్కారు నాశనం చేసిన పర్యవసానాన్ని ఇప్పుడు 140 కోట్ల మంది భారతీయులు భరిస్తున్నారు. ఈరోజు నుంచి పలు నిత్యావసరాలు, మిగతా..2లో

## కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు
# ఓటముల సెంచరీ ఖాయం

- ❖ అసోంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- ❖ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు
- ❖ అసోం అసెంబ్లీ ఎన్నికల ఓటమితో రాహుల్ గాంధీ వంద అపజయాలను పూర్తి చేసుకుంటారని



2లో

ఢిల్లీ : అసోంలో బీజేపీ 'హ్యాట్రిక్' విజయాన్ని సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న అసోం అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు (రాహుల్ గాంధీని ఉద్దేశించి) ఓటముల సెంచరీ పూర్తి చేసే సందర్భం అవుతాయని ఎద్దేవా చేశారు. అసోంలో గత పదేళ్ల బీజేపీ పాలనా కాలాన్ని సేవ, సుపరిపాలన యుగంగా అభివర్ణించారు. అసోంలోని గోగాముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

### రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తాం : మోదీ

## రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరు



2

- ★ అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక చరిత్ర
- ★ రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరు
- ★ ఏపీకి ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుంది

అమరావతి : ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు ఈరోజు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ

## అమరావతి బిల్లుకు
# లోక్‌సభ ఆమోదం

**నేడు రాజ్యసభకు - రాష్ట్రపతి ఆమోదం తర్వాత గెజిట్ నోటిఫికేషన్**

- ● అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- ● రాజ్యసభలో బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనున్న కేంద్రం
- ● ఆ తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న కేంద్రం



అమరావతి : ఆంధ్రుల కల అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధ హామీలో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చింది. 2024 జూన్ 2 నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టం-2014లోని సెక్షన్ 5(2)కి సవరణ చేస్తూ కేంద్ర హోం శాఖ రూపొందించిన బిల్లును ఆ శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సుమారు 2 గంటలపాటు చర్చ తర్వాత అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, మిగతా..2లో

## రాజధానిపై జగన్ కొత్తరాగం - ప్లాన్-డీ
# పేరిట తెరపైకి 'మవిగన్'

- ● రాజధానికి ప్లాన్ బీ పేరిట జగన్ కీలక వ్యాఖ్యలు
- ● అమరావతికి బదులుగా జగన్ కొత్త రాజధాని ప్రతిపాదన
- ● మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయాలని జగన్ ప్రతిపాదన



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై ఇన్నాళ్లు మూడు ముక్కలాట ఆడిన జగన్ ఇప్పుడు మరో కొత్త గానం అందుకున్నారు. అమరావతికి బదులుగా రాజధానిగా 'మవిగన్ (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు)' పేరును ప్రతిపాదించారు. ప్లాన్-దీ కింద మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయాలన్నారు. వీటి పేర్ల నుంచి ఒక్కో అక్షరం తీసుకుని రాజధాని పేరు 'మవిగన్' పెట్టాలని సూచించారు. శాసనసభలో అమరావతిపై తీర్మానం ఒక డ్రామా అని జగన్ విమర్శించారు. రాజధాని కోసం సేకరిస్తున్న లక్ష ఎకరాల్లో మౌలిక వసతుల కోసమే 2 లక్షల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇవి ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. నేడు (బుధవారం) నిర్వహించిన మీడియా సమావేశంలో రాజధానికి ప్లాన్ బీ పేరిట జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాన్ని రాజధాని చేయండి. మచిలీపట్నం నుంచి విజయవాడకు మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## పెరగనున్న ఎండల తీవ్రత - వ్యవసాయం, ఆరోగ్యం, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం

ఈ మేరకు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 45 డిగ్రీల సెల్సియస్‌కు మించే అవకాశం ఉంది. ఇది కేవలం ఉష్ణోగ్రతల పెరుగుదల మాత్రమే కాదు, వ్యవసాయం, ఆరోగ్యం, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎన్ఐడీఎం వాతావరణ శాస్త్రవేత్త సత్యనారాయణ తెలిపారు.

ఈ వేసవిలో పెరగనున్న ఎండల తీవ్రత - 45 డిగ్రీల సెల్సియస్‌కు మించే అవకాశం!

ఈ ఏడాది ఎండ తీవ్రత అధికం: 2015వ సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల్లో 2,350 మంది చనిపోయారని ఎన్ ఐడీఎం వాతావరణ శాస్త్రవేత్త సత్యనారాయణ వెల్లడించారు. అలాంటి పరిస్థితి మళ్లీ 2024లో కూడా వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది కూడా ఎల్ నినో ఇయర్ అవ్వడం వల్ల గత సంవత్సరాలతో పోల్చుకుంటే ఈ సంవత్సరం 2 డిగ్రీలు ఎక్కువగా ఉండే అవకాశముందన్నారు. 43 డిగ్రీల నుంచి 45 డిగ్రీలు నమోదవుతాయని హెచ్చరించారు. పలు నివేదికల ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్‌లో వేడి అనేది ఎల్‌నినో మోడల్ లో ఉండవచ్చని అన్నారు. గతేడాదితో పోల్చి చూస్తే గనక ఈ ఏడాది ఎండ తీవ్రత అధికంగా ఉండవచ్చని పేర్కొన్నారు. "వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వడగాల్పుల మరణాలు ఎక్కువగా ఉంటాయి. పెద్దవాళ్ల దగ్గర నుంచి చిన్న పిల్లల వరకు వడగాల్పులకు గురయ్యే అవకాశం ఉంది. ఉక్కపోత పెరిగే అవకాశముంది. వాతావరణంలో తేమ శాతం పెరగడం వల్ల ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. పగటిపూట ఉష్ణోగ్రత 42-43 డిగ్రీలు, రాత్రి పూట ఉష్ణోగ్రతలు 30-36 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదుకానున్నాయి. అవసరమైతేనే బయటకు వెళ్లాలి." - సత్యనారాయణ, ఎన్ఐడీఎం వాతావరణ శాస్త్రవేత్త ల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌నినో పరిస్థితిని అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించాలని నిపుణులు అంటున్నారు. ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున సాగుపై రైతులకు తగు సూచనలు చేస్తున్నారు. వ్యవసాయ ప్రణాళికలు తప్పనిసరి అని పేర్కొన్నారు. తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం: ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఈ ఏడాది 2 డిగ్రీలు అధికంగా ఉండే అవకాశముందని పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటాయి. వర్షధారంపై ఆధారపడిన జిల్లాల్లో ఎల్ నినో ప్రభావం ఉంటుందని అధికారులు తెలిపారు. రైతులు తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు.

## విమాన ఇంధన ధరలు పాక్షికంగా పెంపు

## సామాన్య ప్రయాణికుల కోసమే

విమాన సర్వీసులను అందుబాటులో ఉంచాలని, సరుకు రవాణా సాఫీగా సాగాలని ప్రభుత్వం కోరుకుంటోందని ఆయన తెలిపారు.

**భారత్‌కు వచ్చే 2 నెలలకు సరిపడా చమురు సప్లైలు : కేంద్రం**

భారత్‌కు వచ్చే 2 నెలలకు సరిపడా ముడి చమురు సప్లైలు ఉన్నాయని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. భారత చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) అన్నీ గరిష్ఠ కెపాసిటీతో పని చేస్తున్నాయని, దేశంలోని పెట్రోలు బంకుల్లో స్టాక్ అయిపోవడం అనేది ఎక్కడా జరగలేదని ఆమె తెలిపారు. 2 నెలల క్రితం 1 బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 70 డాలర్లేనని, ఇప్పుడా రేటు 100 డాలర్లు దాటిందని సుజాత శర్మ గుర్తుచేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా ముడి చమురు ధర పెరిగినా, దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలను ప్రభుత్వం పెంచలేదన్నారు. 2022 ఏప్రిల్ 6 నుంచి ఒక్కసారి కూడా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచకపోగా, 2024 మార్చిలో వాటి రేట్లను రూ.2 మేర తగ్గించారని ఆమె పేర్కొన్నారు. ఆ తగ్గిన రేట్లే ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల ఎఫెక్ట్ భారత ప్రజలపై పడకుండా చూసేందుకు ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. పెట్రోలు, డీజిల్ విక్రయాలపై చమురు మార్కెటింగ్ కంపెనీలకు జరుగుతున్న నష్టాన్ని కేంద్ర సర్కారే భరిస్తోందని సుజాత శర్మ పేర్కొన్నారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు తెలంగాణ బీజేపీ మద్దతు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు పోటీతత్వంతో అభివృద్ధి కావాల్సి ఉందని అన్నారు. విభజన జరిగి పదేళ్లు దాటినా అమరావతిని రాజధానిగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బీజేపీ తరపున అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా..

## రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి

ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు 3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులు ఈ కబ్జాదారులకు నోటీసులు జారీ చేసినా వారు పట్టించుకోలేదు. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదులతో హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాలను నిర్ధారించుకున్న తర్వాత ఈ చర్యలు చేపట్టారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు

## చెరిగిన కల్వకుంట్ల కవిత..



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సీరియస్ అయ్యారు. రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కవిత.

## అన్నం పెట్టిన కేసీఆర్ గురించి

## కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారు

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో జరిగే మైనింగ్ కుంభకోణాన్ని హరీశ్ రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని అన్నారు. మైనింగ్ స్కాం మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. హౌస్ కమిటీ వేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్న సమస్య ఏమిటని ప్రశ్నించారు. సీఐడీ విచారణకు ఆదేశిస్తామని ప్రభుత్వం చెబుతోందని, మంత్రి మీద సీఐడీ విచారణ వేస్తే న్యాయం జరుగుతుందా అని నిలదీశారు. మంత్రిని అధికారులు విచారించే అవకాశం ఉంటుందా అని అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ తనను టార్గెట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని అన్నారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు రేపు (గురువారం) రాజ్యసభ ముందుకు రానుంది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

**అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

అమరావతిని శాశ్వత రాజధానిగా ఉంచాలి: ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉంటుందా అన్న అనుమానానికి ఈ చట్టసవరణ ముగింపు పలుకుతుందని బిల్లుపై చర్చలో ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత ఇచ్చేందుకు అంగీకరించిన ప్రధాని మోదీకి, అమిత్‌షాకు కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి అనేది చంద్రబాబు ఆశయం, కల, ధ్యేయమని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కూటమి ఐక్యతకు కంకణబద్ధుడైన వ్యక్తి పవన్‌కల్యాణ్ అని కొనియాడారు. జగన్ అణచివేత వల్లే అమరావతి ఒక ఉద్యమంగా మారి దేశాన్ని ఆకర్షించిందని పెమ్మసాని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో రాజధాని కీలక పాత్ర పోషిస్తుందని, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. అమరావతి ఏపీ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని నిర్ణయం, మార్పు కేంద్రం పరిధిలోనే ఉంటుందని 2022లో సుప్రీంకోర్టు చెప్పిందని పెమ్మసాని చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంటులో చర్చ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ అమరావతి చట్టబద్ధతకు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. అమరావతికి తగినన్ని నిధులు అందించి ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేలా కేంద్రం సహకరించాలని కోరారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీ ఇంకా పెండింగ్‌లోనే ఉందని మాణికం ఠాగూర్ అన్నారు. మిగిలిన హామీలన్నీ అమలు చేసి విభజనతో నష్టపోయిన ఏపీని ఆదుకోవాలని కోరారు. తప్పనిసరి పరిస్థితుల్లో రాజధాని ఏర్పడింది: రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు జనసేన పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ఎంపీ వల్లభనేని బాలశౌరి లోక్‌సభలో ప్రకటించారు. రాజధాని విషయంలో గత ప్రభుత్వం చాలా ఇబ్బందులు తెచ్చిందని గుర్తుచేసిన బాలశౌరి ప్రజల పూర్తి మద్దతున్న అమరావతిని శాశ్వత రాజధానిగా ఉంచాలని కోరారు. దేశం మొత్తం రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలిపితే వైఎస్సార్సీపీ మాత్రం వ్యతిరేకించడం దురదృష్టకరమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు సందర్భంగా లోక్‌సభలో కలిశెట్టి మాట్లాడారు. వైఎస్సార్సీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేసి రైతుల త్యాగాలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంబద్ధంగా జరిగిన విభజన వల్ల నవ్యాంధ్రప్రదేశ్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో అమరావతి రాజధానిగా ఏర్పడిందని బీజేపీ ఎంపీ పురందేశ్వరి అన్నారు. అలాంటి రాజధానిని వైఎస్సార్సీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు అనిశ్చితిలోకి నెట్టేశాయని ఆక్షేపించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు-2014 పార్లమెంటు ఆమోదం పొందిందని పురందేశ్వరి గుర్తేచేశారు. కాబట్టి రాజధాని మార్పు విషయం కూడా పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని విషయంలో మరో రాష్ట్రానికి ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు అమరావతికి చట్టబద్ధత బిల్లు చట్టరూపం దాల్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇక మూడు ముక్కలాటలు సాగబోవు: అమరావతి చట్టబద్ధత చట్టంతో ఆంధ్రప్రదేశ్‌లో ఇక మూడు ముక్కలాటలు సాగబోవని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ ఉద్ఘాటించారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత బిల్లు ప్రవేశపెట్టాక చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. రాజధాని అనేది కొన్ని నిర్మాణాల సముదాయమో, ఒక నగరమో కాదని సీఎం రమేష్ అన్నారు. అమరావతి తెలుగు ప్రజల గుండె చప్పుడని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అమరావతిని నాశనం చేయడానికే పూనుకుని అదే పనిగా దుశ్చర్యలకు పాల్పడిందని ఎండగట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే 30 ఏళ్లూ ఎన్డీఏ కూటమి పాలనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఎవరూ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదల్చలేరని కుండబద్దలు కొట్టారు. అమరావతి బిల్లుకు వైఎస్సార్సీపీ వ్యతిరేకం: అమరావతికి వ్యతిరేకం కాదంటూనే చట్టబద్ధత బిల్లును వైఎస్సార్సీపీ వ్యతిరేకించింది. ప్రస్తుత స్థితిలో ఉన్న బిల్లును వ్యతిరేకిస్తున్నామంటూ వైఎస్సార్సీపీ ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. అమరావతి చట్టబద్ధత బిల్లుతో ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఎంపీ మిథున్‌రెడ్డి విమర్శించారు. అమరావతి పేరుతో హడావుడిగా బిల్లు తెచ్చేస్తే సరిపోదని రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరు

మొదటి పేజీ తరువాయి

మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వైఎస్సార్సీపీ, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరన్నారు. అమరావతిని ఇంచు కూడా కదిలించలేరు. ఏపీకి ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని సీఎం పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు జిల్లా వింజమూరులో పర్యటించారు. లబ్ధిదారులకు ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

**రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరు: సీఎం చంద్రబాబు**

అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. స్వర్ణాంధ్రకు ఆరు సూత్రాలతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత 5 ఏళ్లు అరాచక, విధ్వంస పాలన సాగిందని అన్నారు. "నా జీవితంలో ఇలాంటి వ్యక్తిని, పార్టీని చూడలేదు. వైఎస్సార్సీపీది మూడు ముక్కలాట, మూడు రాజధానులు నినాదం, ప్రత్యేక శాసనసభ ఏర్పాటు పెడితే కనీసం అసెంబ్లీకి కూడా రాలేదు. మాది వైఎస్సార్సీపీ అని చెప్పుకునేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గు పడాలి" అని సీఎం చంద్రబాబు జగన్ పై మండిపడ్డారు. రాజధాని మీద దుష్ప్రచారం చేశారన్నారు. ముంపు ప్రాంతం, శ్మశానం అంటూ హేళన చేశారని సీఎం అన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నామని పేర్కొన్నారు. నెలకు రూ.2730 కోట్లు ఖర్చు పెడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే రూ.60 వేల కోట్లు పింఛను కింద అందించామని చెప్పారు. స్టూడెంట్స్ స్కూల్ కి వెళ్లేలోపు తల్లుల అకౌంట్ లో డబ్బులు వేస్తున్నామన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీశైలం, పోలవరం వాటర్ ఉదయగిరికి కూడా వస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు P4ను తీసుకొచ్చామని, 25 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అదానీ సిద్ధంగా ఉన్నారని సీఎం అన్నారు. వింజమూరులో ఏర్పాటు చేసిన డీఆర్డీఓ రక్షణ ఉత్పత్తుల స్టాల్ ను సీఎం పరిశీలించారు. సూక్ష్మ సేద్యం ద్వారా పండించిన పామాయిల్, జొన్న, బొప్పాయి తదితర పంటలకు సంబంధించిన స్టాళ్లను సందర్శించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ , మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# రాజధానిపై జగన్ కొత్తరాగం - ప్లాన్-దీ పేరిట తెరపైకి 'మవిగన్'

మొదటి పేజీ తరువాయి

దూరం 70 కి.మీ. విజయవాడ నుంచి గుంటూరుకు 40కి.మీ. ఈ ప్రాంతంలో మొత్తం 110 కి.మీ హైవే ఉంది. మవిగన్ పేరుతో రాజధాని ప్రాంతాన్ని ప్రకటించండి. ఆ పేరు వింటే జగన్ గుర్తొస్తాడనుకుంటే వేరే పేరు పెట్టండి". - వైఎస్ జగన్, మాజీ ముఖ్యమంత్రి అప్పుడు అలా, ఇప్పుడు ఇలా : గతంలో వైఎస్ జగన్ అమరావతి రాజధాని విషయంలో వైరుధ్య వ్యాఖ్యలు చేశారు. 2014లో ప్రతిపక్ష నేతగా అమరావతికి మద్దతు తెలిపినప్పటికీ, 2019లో ముఖ్యమంత్రి అయ్యాక, అమరావతి నిర్మాణం ఆర్థికంగా సాధ్యం కాదని, ఇది 'ఇన్సైడర్ ట్రేడింగ్'కు పాల్పడేలా ఉందని విమర్శించారు. అలాగే అమరావతి నిర్మాణానికి లక్షల కోట్ల రూపాయలు అవసరమవుతాయని, ఇది సాధ్యం కాదని ఆయన పలుమార్లు పేర్కొన్నారు. అదేవిధంగా అమరావతిలో రైతుల నుంచి సేకరించిన భూములలో అక్రమాలు జరిగాయని, అక్కడ మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యారని విమర్శించారు. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ అమరావతిలో అక్రమాలు జరిగినట్టు ఎక్కడా నిరూపించలేకపోయారు. తెరపైకి మూడు రాజధానుల ప్రతిపాద : దీనివల్ల అమరావతిని రాజధానిగా కాకుండా, మూడు రాజధానుల ప్రతిపాదనను తెచ్చారు. అనంతరం పాలనా



వికేంద్రీకరణ పేరుతో విశాఖపట్నం (పరిపాలన), అమరావతి (శాసనసభ), కర్నూలు (న్యాయవ్యవస్థ) లతో మూడు రాజధానుల విధానాన్ని తీసుకువచ్చారు. అమరావతిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి జరగాలని జగన్ వాదించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరాతినే అని అసెంబ్లీలో తీర్మానం చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు నేడు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర రాజధానిపై మరో కొత్త గానం అందుకున్నారు. అమరావతికి బదులుగా రాజధానిగా మవిగన్ పేరును ప్రతిపాదించారు. సభ నుంచి వాకౌట్ చేసిన వైఎస్సార్సీపీ : ఈ అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంటులో అన్నీ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించినా వైఎస్సార్సీపీ మాత్రం వ్యతిరేకించింది. బిల్లును వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేసింది. అమరావతికి వ్యతిరేకం కాదంటూనే బిల్లును వైఎస్సార్సీపీ వ్యతిరేకించింది. అమవాతికి బిల్లుపై పార్లమెంటులో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ, "అమరావతికి మేము వ్యతిరేకం కాదు. అమరావతి అనే పేరు మాత్రమే కాదు, రైతులకు ఏం చేస్తున్నారో స్పష్టంగా చెప్పాలి. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. రైతుల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. అమరావతిపై 2014-19 మధ్య చంద్రబాబు రూ.15 వేల కోట్లే ఖర్చు చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు చంద్రబాబు నెరవేర్చలేదు. ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు చంద్రబాబు ఇవ్వలేదు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రైతులకు ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు? 50 వేల ఎకరాలు ఉండగా మరో 50 వేల ఎకరాలు కావాలంటున్నారు. కోల్‌కతా కేవలం 51 వేల ఎకరాల్లోనే ఉంది. దిల్లీ కేవలం 15 వేల ఎకరాల్లోనే ఉంది. రాజధాని విషయంలో చంద్రబాబుకు స్పష్టత లేదు. అమరావతికి అదనపు భూసేకరణ అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నాం" అని మిథున్‌రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు ఓటముల సెంచరీ ఖాయం

మొదటి పేజీ తరువాయి

అసోంలో యూసీసీని అమలు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలను అనుసరిస్తోందని ఆరోపించారు. సమాజంలో విభజనలు సృష్టించగల చట్టాన్ని గతంలో కూడా ఆ పార్టీ ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించిందని మండిపడ్డారు. ఆదివాసీ హక్కులను కాపాడతామని ఓటర్లకు మోదీ హామీ ఇచ్చారు. "2014కి ముందు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం మత హింసపై ఒక బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించింది. ఓ నిర్దిష్ట ఓటు బ్యాంకును సంతృప్తి పరచడమే ఈ బిల్లు లక్ష్యం. ఈ బిల్లు హింసకు పాల్పడిన వారిలో మెజారిటీ వర్గాన్ని దోషులుగా, మైనారిటీలను బాధితులుగా చిత్రీకరిస్తుంది. ఇది విభజనవాద బిల్లు. బీజేపీ దీనిని వ్యతిరేకించింది. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే సమాజంలోని మెజారిటీ వర్గం ఎంతటి వేధింపులను ఎదుర్కొని ఉండేదో ఊహించండి. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ అసోంలో అలాంటి బిల్లునే తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికల్లో గెలవడానికే కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నారు. "

**--నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రి**

కాంగ్రెస్ చీకటి పాలనను ప్రస్తుత యువత చూడలేదు : మోదీ

గత పదేళ్లలో అసోం అభివృద్ధిలో సుదీర్ఘ ప్రయాణాన్ని సాగించిందని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుత యువతరం బీజేపీ సుపరిపాలనను మాత్రమే చూశారే తప్ప, కాంగ్రెస్ పార్టీ చీకటి పాలనను చూడలేదన్నారు. గత దశాబ్ద కాలంలో అసోం అభివృద్ధిలో ఒక సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసిందన్నారు. గత పదేళ్ల కాలంలో అసోంకు చెందిన వేలాది మంది యువత తుపాకులను పక్కన పెట్టి భవిష్యత్తుపై దృష్టిసారించారని తెలిపారు. కాంగ్రెస్ తన పాలనలో మౌలిక సదుపాయాల లోపాలను సరిదిద్దడంలో విఫలమైందని ఆరోపించారు. "మొదట శర్బానంద సోనోవాల్ నాయకత్వంలో, ఆ తర్వాత హిమంత బిశ్వశర్మ మార్గదర్శకత్వంలో గత పదేళ్లుగా అసోం సేవ, సుపరిపాలన అనే కొత్త శకాన్ని చూసింది. త్వరలో రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు అభివృద్ధి చెందిన అసోంను నిర్మించే ఎన్నికలు. మరికొద్ది రోజుల్లో జరగబోయే అసోం శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో ఎన్‌డీఏకు హ్యాట్రిక్ విజయం ఖాయం. అలాగే కాంగ్రెస్‌కు ఓటముల హ్యాట్రిక్ కూడా ఖాయం. అంతేకాకుండా కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు ఓటముల సెంచరీ కూడా ఖాయంగా కన్పిస్తోంది. అసోం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత ఇదే నా మొదటి బహిరంగ సభ. ఇక్కడ కనిపిస్తున్న ఈ జనసముద్రమే మూడోసారి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం ఖాయమని చెప్పడానికి నిదర్శనం. ప్రజల ఆశీస్సులతో నేను వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని అధిరోహించాను. "

**-- నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రి**

బీజేపీ పాలనలో అసోం సాధించిన అభివృద్ధిని, కమలం పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించారు. ప్రజల నుంచి లభిస్తున్న విస్తృత మద్దతు, ఉత్సాహమే అసోం ఎన్నికల్లో వరుసగా మూడోసారి బీజేపీ సర్కార్ అధికారంలోకి రాబోతుందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 15 లక్షలకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతాయని వెల్లడించారు. అలాగే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. లఖ్‌పతి దీదీ పథకం ద్వారా 40 లక్షల మహిళలకు ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. అసోంలో ఉన్న 126 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకి, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఈ ఎన్నికల్లో హోరాహోరీ పోరు జరగనుంది.

# ఇది 'బీజేపీ లూట్ దివస్'- నిత్యావసరాల ధరలు పెరుగుతుండడంపై కాంగ్రెస్ ఫైర్

900కుపైగా ఔషధాల ధరలు పెరగబోతున్నాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్య సంరక్షణ వ్యయాలు చుక్కలను అంటుతున్నాయి. గుండె జబ్బులు ఉన్న రోగులకు అమర్చే కరోనరీ స్టంట్ల ధరలూ పెరిగాయి. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఈ సిలిండర్ల సప్లై దారుణంగా తగ్గిపోయింది. దీంతో టీ రేటు, రోడ్డుపక్కన అమ్మే తినుబండారాల రేట్లు కూడా పెరిగిపోయాయి. ప్రత్యేకించి ప్రభుత్వ స్కూళ్లలో అమలుచేసే మధ్యాహ్న భోజన పథకంపైనా ప్రతికూల ప్రభావం పడుతోంది. విమాన ఇంధనం ధర మరింత ప్రియం అవుతోంది. ఒకప్పుడు సామాన్య పౌరులూ విమానాల్లో ప్రయాణించేవారు. ఇప్పుడు విమాన ప్రయాణం అనేది ఖరీదైన విషయంగా మారిపోయింది. సాక్షాత్తూ ప్రభుత్వమే విమాన టికెట్ల ధరలపై పరిమితిని ఎత్తేసింది. బిట్యుమెన్ ధరలూ 50 శాతం పెరిగాయి. ప్రజలు ఇప్పుడు మరింత ఎక్కువ టోల్ ట్యాక్స్‌ను చెల్లించాల్సి వస్తోంది. ఇది హైవేలపై దారుణమైన దోపిడీలా మారిపోయింది. స్పీడ్ పోస్ట్ ఛార్జీ సైతం 34 శాతం పెరిగింది. ప్లాస్టిక్ వస్తువులు, స్టీల్, సిరామిక్స్, రైతులు వినియోగించే పీవీసీ పైపుల ధరలూ పెరిగాయి. దేశ నిర్మాణ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది" అని ట్వీట్‌లో ఖర్గే ప్రస్తావించారు.

లోక్‌సభ సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం : కాంగ్రెస్

లోక్‌సభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచే బిల్లును బలవంతంగా ఆమోదింపజేయాలని మోదీ సర్కారు భావిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దీనివల్ల దక్షిణ, ఈశాన్య, పశ్చిమ భారత్‌లలోని చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ ఆ ప్రతిపాదిత బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే, ప్రతీ రాష్ట్రంలోనూ లోక్‌సభ సీట్లు 50 శాతం మేర పెరుగుతాయన్నారు. దీనిపై ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారని, ఆ బిల్లుపై అధికారిక ప్రకటన వెలువడ్డాక మరిన్ని రాష్ట్రాలూ వ్యతిరేకించే అవకాశం ఉంటుందని జైరాం రమేశ్ చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో సరిసమానంగా 50 శాతం చొప్పున లోక్‌సభ సీట్లను పెంచితే, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఈవిషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్యనున్న గ్యాప్ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

రాష్ట్ర అసెంబ్లీల సీట్లనూ 50 శాతం పెంచే ప్లాన్

"ఉదాహరణకు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లు, తమిళనాడులో 39 సీట్లు ఉన్నాయి. కానీ ప్రతిపాదిత బిల్లు ప్రకారం యూపీలో సీట్ల సంఖ్య 120కి పెరుగుతుంది. ఇక ఇదే సమయంలో తమిళనాడులోని సీట్లు 59కే పరిమితం అవుతాయి. కేరళలో 20 నుంచి 30కి, బిహార్‌లో 40 నుంచి 60కి సీట్లు పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాల్లోని సీట్ల సంఖ్య 66కు, ఉత్తరాది రాష్ట్రాల్లోని సీట్ల సంఖ్య 200కు చేరుతుంది. దీనివల్ల తాత్కాలికంగా లోక్‌సభ సీట్ల నిష్పత్తి మారకపోవచ్చు. కానీ దీర్ఘకాలంలో చాలా ప్రతికూల పరిణామాలు కనిపిస్తాయి. ఇలాంటి బిల్లును మోదీ సర్కారు ఏకపక్షంగా తయారు చేయడం సరికాదు. చివరకు రాష్ట్ర అసెంబ్లీల సీట్లనూ 50 శాతం పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనిపైనా కూలంకశమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది"

## ఈదురుగాలుల బీభత్సానికి

# మొక్కజొన్నపంట నేలమట్టం..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్ద కోమటిపల్లి గ్రామానికి చెందిన బండి కొమురయ్యం/ ఐలయ్య మూడు ఎకరాల వ్యవసాయ భూమి ని కౌలుకు తీసుకోని రైతు వర్షాకాలం సీజన్లో పత్తి పంట వేయగా వర్షాలు బాగా పడి పత్తి పంట రాలేదు. వేసంగిలోనైనా మొక్కజొన్న పంట వస్తుంది అనుకుంటే ఈదురు గాలుల బీభత్సానికి పంట మొత్తం నెల మట్టం అయింది. అగ్రికల్చర్ అధికారులకు తెలియచేసిన కూడా ఫీల్డ్ మీదికి రావడం లేదని రైతు ఆవేదన చెందుతున్నాడు. ఆరుకాలం కష్టపడి అప్పులు తెచ్చి మిత్తి కట్టలేక ఇబ్బంది పడుతున్న రైతును ఆదుకోవాలని ఉప సర్పంచ్ గద్దం రమేష్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

# చలివేంద్రం ప్రారంభించిన యువకులు

### వార్డ్ సభ్యులు కొంకల్ ఆంజనేయులు



**విజేత కృష్ణ :** కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని టైరోడ్ దగ్గర బుధవారం మెకానిక్ రాము, స్థానికులు, చలివేంద్రం ప్రారంభించారు. మండలం కార్యాలయాలకు, వివిధ పనులు నిమిత్తం, ప్రయాణికులు, పనులు కోసం వచ్చిన ప్రజలకు తమ దాహార్తి తీర్చడానికి మెకానిక్ రాము సహకారంతో చలివేంద్ర ఏర్పాటు చేశానన్నారు ముఖ్య అతిథిగా మూడవ వార్డ్ సభ్యులు కొంకల్ ఆంజనేయులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ రోజు,రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచు కొని ప్రయాణికులకు ప్రజలకు చలివేంద్ర ఎంతో ఉపయోగ పడుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో మూడవ వార్డ్ మెంబర్ కొంకల్ రవీంద్ర, వాకిటీ నారాయణ, గాజుల, గుండప్ప సౌకారి, కొంకల్ వెంకటేష్, అనిల్ మెకానిక్ రాము, చంద్రు, మెకానిక్ ఆంజనేయులు, సుబ్బా రెడ్డి, సత్తి బస్సు వాసు నాగేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.

## గర్భిణీలు, చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే ఆహార పదార్థాలు సద్వినియోగం చేసుకోవాలి..

### పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి మమత..






**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో సర్పంచ్ నైనా కంటి మమత ,ఉప సర్పంచ్ మాదం చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొనిఆరోగ్యలక్ష్మి కమిటీ మెంబర్స్ ని ఎన్నుకొని మీటింగు నిర్వహించడం జరిగింది. ఆరోగ్య లక్ష్మి మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యముఅంగన్వాడీ కేంద్రంలో జరిగే సేవలు గూర్చి మరియు ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, గర్భం ధరించిన నుండి బిడ్డకు జన్మనిచ్చిన రెండు సంవత్సరాల వరకు ఉన్న దశ 1000 రోజులు ప్రాముఖ్యత గురించి ఆరోగ్య సేవలు మరియు గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు కిశోర బాలికలకు చిక్కి ప్యాకెట్స్ , ఇమినైజేషన్ ,పూర్వ ప్రాథమిక విద్య ,విషయాల గూర్చి చర్చించుకోవడం జరిగింది . ఈ కమిటీకి చైర్మన్గా సర్పంచ్ నైనాకంటి మమత కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ ఉంటారు.మొత్తం 11 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు ,బాలింతలు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల తల్లులు ,కిశోర బాలికలు,, సైన్స్ టీచర్స్ అంకుష్ ,విజయ్ కుమార్ , కార్యదర్శి మాలతి, ఏఎన్ఎం సునీత,అంగన్వాడి టీచర్ స్వరూప,శ్రీమతి ,శ్యామల ,ఆశా వర్కర్ ,,ఆయా,తల్లులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మికమిటీ మీటింగ్..

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ చాట్ల విజయ - రవీందర్..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్లపల్లి మండల కేంద్రం లో -5వ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆరోగ్యలక్ష్మి కమిటీ మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య లక్ష్మి మీటింగ్, విహెచ్ఎస్ ఎన్ డి ( గ్రామ ఆరోగ్య మరియు పోషణ దివాస్), కిశోర బాలికలకు చిక్కి డిస్ట్రిబ్యూషన్ తో పాటు 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకి టి హెచ్ ఆర్ ( బాలామృతం) డిస్ట్రిబ్యూషన్ ఒ హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము లో అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలు గూర్చి మరియు ఆహార పదార్థాల పంపిణీ, అనుబంధ పోషకాహారం, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య సేవలు మరియు గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇమినైజేషన్ , పూర్వ ప్రాథమిక విద్య విషయాల గూర్చి, స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు పండ్లతో పాటు చిరుధాన్యాలు ఆహారంలో భాగంగా చేర్చుకోవాలని వివరించడం జరిగింది. ఆ తర్వాత 6 నెలల అబ్బాయికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి, 3 సంవత్సరాల పాపకి అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డ్ మెంబర్ చిలకమారి శ్రీనివాస్ , తిప్పారపు మమత , గర్భిణీలు, బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులు, మూడు నుండి ఆరు సంవత్సరముల పిల్లల తల్లులు, కిశోరబాలికలు, అంగన్వాడి టీచర్స్ రజిత, వెన్నెల ఆశా వర్కర్ స్వరూప, ఆయాలు కవిత, దమయంతి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీసీ వ్యతిరేక వైఖరి విడనాడకపోతే గత ప్రభుత్వ గతే పడుతుంది

### బీసీ సబ్ ప్లాన్, ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు చెల్లించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదు

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ వెల్లడి

**విజేత:మొగుళ్ళపల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముచ్చటగా మూడోసారి జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో బీసీల డిమాండ్లను చర్చించకుండా, బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం సరిదిద్దకుండా నిర్వహించిన ఈ అసెంబ్లీ సమావేశాలు బీసీలను తీవ్ర నిరాశకు గురిచేశాయని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం వేముల మహేందర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము అధికారంలోకి రాగానే మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొస్తామని, బీసీల బడ్జెట్ ప్రతి ఆర్థిక సంవత్సరం 20 వేల కోట్లు కేటాయించి, ఐదు సంవత్సరాల కాలంలో లక్ష కోట్లు కేటాయిస్తామని, ర్యాంకుతో నిమిత్తం లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించి, బకాయిలను చెల్లిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట మారుస్తుందని ఆయన ఆరోపించారు. గత రెండు సంవత్సరాల కాలంలో బీసీల సంక్షేమానికి కేవలం 9,200 వేల కోట్లు,11, 400వేల కోట్లు కేటాయించి, ఈ రెండు సంవత్సరాలుగాను కేవలం 6,000వే ల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, మూడు బడ్జెట్ లు అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన, బీసీ సబ్ ప్లాన్ పై అసెంబ్లీలో కనీసం చర్చ కూడా పెట్టకపోవడం చాలా దారుణమన్నారు. ఫీజుల రియంబర్స్మెంట్ నిధులు రాక బీసీ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వంలో కనీసం స్పందనలేదని, విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించకుండా పేద విద్యార్థుల ఉసురు తీసుకుంటుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసం ఎస్సీ, ఎస్టీ వికలాంగుల కోసం 50 శాతం రిజర్వేషన్లు, అదనంగా జనరల్ మహిళలకు కూడా 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేసి జీవో నెంబర్ 6 ను విడుదల చేసిందని, ఈ రిజర్వేషన్ల కేటాయింపులో బీసీలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటల్లో ఉన్న చిత్తశుద్ధి చేతల్లో లేదని, బీసీలకు అడుగడుగునా అన్యాయం చేస్తూ..బీసీల అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బీసీల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధత కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాలని, బీసీల సంక్షేమ బడ్జెట్ ను 20,000 వేల కోట్లకు పెంచాలని, గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 7,500 వేల కోట్ల ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ నెలను మొత్తం బీసీ ఉద్యమాల మాసంగా మారుస్తామని వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు.



# భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలి

### సింగరేణి గనులు ఏర్పాటుతో రైతులు భూములు కోల్పోయిన వారికి పరిహారం అందించాలి

### ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు జారిపై సమావేశం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత :జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులను నిర్ధారణ చేసి గుర్తించి భూ హక్కు పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి డివిజన్ పరిధిలోని రెవెన్యూ మరియు అటవీ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు జారిపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలాల వారిగా ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న రైతులు, భూ సమస్యల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్మారావుపేట గ్రామంలోని రైతులు దీర్ఘకాలంగా సాగు చేస్తున్న భూమిలో సింగరేణి గనులు ఏర్పాటుతో కొందరు రైతులు భూములు కోల్పోయారని వారికి పరిహారం అందించాలని సూచించారు. గనులు ఏర్పాటు తదుపరి మిగిలిన భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే సింగరేణి గనులు, జెన్కో పరిశ్రమ ఏర్పాటుతో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న రైతులకు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని తెలిపారు.కోర్టు వివాదాల్లో లేని భూములు జోలికి వెళ్లకుండా ఇతర భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని సూచించారు. దాదాపు 70 సంవత్సరాలుగా సాగులో ఉన్న రైతులకు కోర్టు కేసులు లేని పక్షంలో గ్రామ సభల ద్వారా భూ హక్కు పత్రాలు జారీ చేయాలని తెలిపారు. భూ హక్కు పత్రాలు లేకపోవడం వల్ల రైతులు రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కోర్టు వివాదాలు లేని భూములను లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భుదాన బాధితులతో న్యూడెమోక్రసీ సదస్సు

### బండారి ఐలయ్య సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం పట్టణం వెలుగుమట్ల భూబాధితులతో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సదస్సుకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధన్న మాట్లాడుతూ-- 62 ఎకరాల ఏడు గంటల భూమి మొత్తం భూదాన భూమి దానికి తక్షణమే భూదాన బోర్డు ఏర్పాటు చేయాలి. అని అక్కడ దాదాపు 30 ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం అప్పజెప్పింది దాన్ని తక్షణమే వెనక్కి తీసుకురావాలి . వారిని తొలగించాలని అది దాదాపు 500 కోట్ల ఆదాయం గల భూమి ప్రవేటు వ్యక్తుల చేతికి అప్పజెప్పి పేదలు గుడిసెలు వేసుకున్న ప్రదేశాన్ని మాత్రం పోలీసులు ప్రైవేటు వ్యక్తులు, రెవెన్యూ ఆఫీసర్లు, మున్సిపాలిటీ వ్యక్తులు బుల్డోజర్లు, జెసిపిలు, పెద్దపెద్ద యంత్రాలతోని సూర్యుడు ఉదయించక ముందే ఆ ప్రదేశాన్ని మొత్తం నేలమట్టం చేశారు.ఇది ఎక్కడ ప్రజాస్వామ్యం అని వారు ప్రశ్నించారు. చట్ట ప్రకారం న్యాయ ప్రకారం భూదాన ఉర్దూ చైర్మన్ మరియు జడ్జి చంద్రకుమార్ లాంటివారు స్వయానా భూమి భూదాన భూమి మొత్తం పేదలకే దక్కాలని చెప్పినప్పటికీ సుప్రీంకోర్టు స్టేటస్కో ఇచ్చినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ఇక్కడ ఉన్న మంత్రులు వారి కబంధ హస్తాలతో ఆ భూమిని మొత్తాన్ని కలెక్టర్ కనుసన్నలతో నేలమట్టం చేశారు.కలెక్టర్ ప్రజల మనిషా,ప్రభుత్వ మనిషా బలవంతంగాభూములను నేలమట్టం చేయటం వారి చేతుల నుంచి గుంజుకోవడం ఏ ప్రజాస్వామ్యం ఏ చట్టంలో ఉన్నది అని వారు అన్నారు. పేదలను వెర్రిబాగులను చేస్తే ఊరుకునేది లేదని పిడికిలి బిగించి కొట్లాడి ఐక్యంగా ఉండాలని వారు అన్నారు. నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వకుండా కూల్చివేసిన స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పటం వెద్దూరంగా ఉన్నదని వారు అన్నారు అసలు కూల్చడం ఏంది కూల్చిన వారిలో 311 మందిని గుర్తించాము అనటం ఇదేదో ముందే గుర్తించకపోవడం ఈ ప్రభుత్వం వెర్రి భాగవతుల తనమని వారు అన్నారు. ఇదే ముందు జరిగి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది కదా ఇంతమంది పేదల రోడ్డు పాలనబడే వారు కాదు కదా అన్నానికి నీళ్లకి తిండికి భర్తకి నోచుకోకుండా పిల్లల చదువులు అనేకమందికి ఇదెక్కడి అన్యాయం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చట్ట పరంగా భూదాన భూమిలో 1895 మందికి పట్టాలు అందించాలని వారు జీవించటానికి సరైన మౌలిక వసతులు కల్పించాలని వారు అన్నారు. నివురు కప్పిన నిప్పులాగా ఉన్నది ఎప్పుడైనా చెలరేగి మంటలు లేచే అవకాశాలు ఉన్నాయని తక్షణమే నిరుపేదలకు అందరికీ పట్టాలు అందించి ఇండ్లను ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ శ్రీకారం చుడుతుందని అవసరమైతే జిల్లా దాటి రాష్ట్ర సచివాలయాన్ని కూడా ముట్టడి చేయడం కోసం భూదాన బాధితుల తోటి వివిధ పార్టీ రాజకీయ నాయకులతోటి సన్నాక సమావేశాలు ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణ తీసుకోబోతున్నమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భూదాన భూమి బాధితులు కూరపాటి రామారావు, రామాంజనేయులు ఖదీర్,పాషా జయమ్మఆంజనేయులు పుల్లమ్మ సత్యవతి సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రాంరెడ్డి, జిల్లా నాయకులు వై ప్రకాష్, గిరి, లక్ష్మి ,రమేష్, మోహన్ రావు ,జానకి, సురేష్, ఉమా శంకర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.






# యాదవ కురుమ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం జయప్రదం చేయండి

### కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఈనెల 5వ తారీఖున ఖమ్మం జిల్లా యాదవ కురుమల సర్పంచుల, ఉప సర్పంచుల, మార్కెట్ కమిటీ చైర్మన్ ల, మున్సిపల్ కౌన్సిలర్ల మరియు అధికార కాంగ్రెస్ పార్టీ ఏకైకయాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి జరిగే సన్మాన కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమం ప్రచారంలో భాగంగా బుధవారం నాడు సన్మాన కరపత్రములను కారేపల్లి మండలంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవ కురుమలకు రాజకీయంగా జనాభాకు తగ్గట్లుగా ప్రాధాన్యత లేకపోవడం చాలా దురదృష్టకరమని, ఇంకా కుల వృత్తిని మాత్రమే గౌరవంగా పూజించడం, విద్యాపరంగా వెనుక పడటం, ఐక్యత లోపించడం లాంటి అంశాల వలన రాజకీయంగా సామాజికంగా, వెనుకబడి పోతున్నామని, యాదవ్ కురుమల సంఘటత లక్ష్యంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున రాజకీయా లతీతంగా, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యువకులు మేధావులు, రాజకీయ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, మారబోయిన రాము దేగల ఉపేందర్, ఇమ్మడి తిరుపతి రావు,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్, బచ్చల కూరి నరేష్, నిజంగా నరేష్ చెవుల లక్ష్మీనారాయణ, ఇమ్మడి సీత, దేగల సైదులు రాబోతు నరసింహ, గోసి రమేష్, పాలిక వీరస్వామి, ఎనిక రవి, గద్దం వెంకటేశ్వర్లు, బోళ్ల రమేష్ కదారి వెంకట్, మేకల కుమార్, గడ్డమీది శ్రీను తోకల సాయి, మేకల హరీష్, జంగా మధు, ఏర్నాగి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లా నీటిపారుదల శాఖ ఇంజనీరుగా ఎం వెంకటేశ్వర్లు పదవీ బాధ్యతలు స్వీకరణ

### ఘనంగా సన్మానించిన టీఎన్జీవో ఖమ్మం జిల్లా నాయకులు

**విజేత ఖమ్మం ప్రతినిధి :** తెలంగాణ ఖమ్మం జిల్లా నీటిపారుదల శాఖ ముఖ్య ఇంజనీర్ ఎం. వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్, ఖమ్మం జిల్లా ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రావు , ట్రెజరర్లెనిన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీబు సాహెబ్, వైస్ ప్రెసిడెంట్ భీముడు, చారి, వెంకట్రావు, గోపయ్య, శ్రీనివాస రావు, సంధ్య రాణి, వీణ కుమారి, జి. శ్రీనివాస రావు, హిమ బిందు, రవితేజ, రాజ్య లక్ష్మి,, అర్జున్, ముత్యాల దేవి, ప్రసాద్, రామయ్య, సుదర్శనం, తదితరులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేయుటము జరిగినది.





## కాగజ్ నగర్లో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని సుభాష్ కాలనీకి చెందిన పంజాల సత్యనారాయణ గౌడ్ కుటుంబానికి మంజూరైన రూ. 1,14,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అందజేశారు. సత్య నారాయణ కుమారులు కళ్యాణ్, కార్తీక్లకు తన నివాసంలో చెక్కును అందజేస్తూ.. అత్యవసర చికిత్స ఖర్చులకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఊరటనిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## రక్తదానం చేసి ఉదారత చాటుకున్న ఉపాధ్యాయుడు సుంకరి కృష్ణ

### పలువురి అభినందనలు



**విజేత,పాపన్నపేట :** ఆపదలో ఉన్న గర్భిణీ స్త్రీ కి ఉపాధ్యాయులు సుంకరి కృష్ణ రక్తదానం చేసి ఉదారత చాటుకున్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల శిరీష ప్రసూతి నిమిత్తం మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వెళ్లారు. ఆమెకు అత్యవసరంగా ఏ నెగటివ్ రక్తం అవసరమని డాక్టర్లు తెలియజేశారు. దీంతో కుటుంబస్తులు సోషల్ మీడియాలో ఏ నెగటివ్ రక్తం అత్యవసరం అని మెసేజ్ పోస్ట్ చేయడంతో, టేక్మాల్ మండలం బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సుంకరి కృష్ణ తక్షణం స్పందించి తనది ఏ నెగటివ్ రక్తం అని రక్తదానం చేస్తానని కుటుంబస్తులకు సమాచారం అందించారు. బుధవారం మెదక్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో నేరెళ్ల శిరీష కు కృష్ణ రక్తదానం చేశారు. ఉపాధ్యాయుని ఉదారత పట్ల కుటుంబ సభ్యులు, పలువురు అభినందించి, ధన్యవాదాలు తెలిపారు. టీచర్ కృష్ణ ఉదారత ఆదర్శనీయమని పలువురు ప్రశంసించారు.

## భూపాలపల్లి ట్రెజరీలో అజహార్ షరీఫ్‌కు సహాయకోశాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు

### జిల్లా ట్రెజరీస్ అకౌంట్స్ అధికారి జ్యోతిరావు



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి ట్రెజరీ కార్యాలయంలో ఉప-కోషాధికారిగా విధులు నిర్వహిస్తున్న అజహర్ షరీఫ్‌కు సహాయ కోశాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ రాష్ట్ర ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్, హైదరాబాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, అజహర్ షరీఫ్ తన ప్రస్తుత విధులతో పాటు సహాయ కోశాధికారిగా అదనపు బాధ్యతలనుకూడానిర్వర్తించనున్నారు. శాఖ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగేందుకు ఈ నియామకం దోహదపడుతుందని డిటిఓ జ్యోతిరావు తెలిపారు. అజహర్ షరీఫ్ గతంలో కూడా తన విధులను సమర్థంగా నిర్వహించిన అనుభవం ఉండటంతో, కొత్త బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సహాయ కోశాధికారి పదవీ బాధ్యతలు చేపట్టిన అజహర్ షరీఫ్ ను సిబ్బంది అభినందించారు.

## సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం అందజేసిన కందికట్కూర్ గౌడ సంఘం



**విజేత ఇల్లంతకుంట :** ఇల్లంతకుంట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం ప్రతి గ్రామ గౌడ సంఘం నుంచి విరాళాలు సేకరించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్, పోత్తూర్ ఉప సర్పంచ్ బండారి నరేష్ గౌడ్ తదితర నాయకులు జవారిపేట గౌడ సంఘం అధ్యక్షుడు మెరుగు తిరుపతి గౌడ్, సభ్యులు మెరుగు భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్‌లతో కలిసి కందికట్కూర్ గ్రామ గౌడ సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కందికట్కూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం రూ.10,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తాళ్లపెల్లి రవి, చిక్కిళ్ల లక్ష్మణ్ గౌడ్, దొమ్మాటి శ్రీనివాస్, దొమ్మాటి వెంకన్న, దుమ్మాటి దేవయ్య, నరేష్, నర్సయ్య, రాచకొండ రోశయ్య, ముత్యం రాములు, తాళ్లపెల్లి కిషన్, తాళ్లపల్లి లక్ష్మీరాజ్యం, రాచకొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గణపసముద్రంలో మృతదేహం లభ్యం



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన వివాహిత సిరంగి లావణ్య 38 సంవత్సరాలు. మంగళవారం కనిపించకుండా పోయి బుధవారం గణ పసముద్రం చెరువులో శవమై తేలింది. మండల కేంద్రంలో నివాసముండే సిరంగి కుమారస్వామి భార్య లావణ్య మంగళవారం తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిపోయింది. బంధువుల ఇండ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో కుమారస్వామి పోలీసులను ఆశ్రయించారు. కాగా బుధవారం మధ్యాహ్నం చెరువులో మృతదేహం ఉన్నట్లుగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు చెరువు సమీపంలో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా లావణ్యగా గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.



## ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులను నిర్ధారణ చేసి భూమి హక్కు పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలి



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు







**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గంలో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులను నిర్ధారణ చేసి గుర్తించి భూ హక్కు పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూపాలపల్లి డివిజన్ పరిధిలోని రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు జారిపైసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలాల వారిగా ప్రభుత్వ భూముల్లో సాగులో ఉన్న రైతులు,భూసమస్యల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామంలోని రైతులు దీర్ఘకాలంగా సాగు చేస్తున్న భూమిలో సింగరేణి గనులు ఏర్పాటుతో కొందరు రైతులు భూములు కోల్పోయారని వారికి పరిహారం అందించాలని సూచించారు. గనులు ఏర్పాటు తదుపరి మిగిలిన భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సింగరేణి గనులు,జెన్కోపరిశ్రమ ఏర్పాటుతోభూములుకోల్పోయిన రైతులకుపరిహారంచెల్లించాల్సి ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న రైతులకు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి హక్కు పత్రాలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు వివాదాల్లో లేని భూములు జోలికి వెళ్లకుండా ఇతర భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని సూచించారు. దాదాపు 70 సంవత్సరాలుగా సాగులో ఉన్న రైతులకు కోర్టు కేసులు లేని పక్షంలో గ్రామ సభల ద్వారా భూ హక్కు పత్రాలు జారీ చేయాలని తెలిపారు. భూ హక్కు పత్రాలు లేకపోవడం వల్ల రైతులు రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రయోజనాలనుపొందలేకపోతున్నారని ఆయన తెలిపారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ"**

మాట్లాడుతూ కోర్టు వివాదాలు లేని భూములను లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న గ్రామ సభలు ఘనంగా... ప్రతి గ్రామంలో ప్రభుత్వ పనితీరుపై సమగ్ర నివేదికలు!

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణకు శ్రీకారం -- పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్





**విజేత మెదక్ :** ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న చేపట్టనున్న గ్రామ సభలు, మున్సిపల్ వార్డు సభలను అత్యంత పకడ్బందీగా, సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించిన కలెక్టర్... ఈ గ్రామ సభలు సాధారణ కార్యక్రమాలు కాదని, ప్రభుత్వ పనితీరును ప్రజలకు తెలియజేసే ముఖ్య వేదికగా నిలవనున్నాయని పేర్కొన్నారు. గ్రామ సభలను పండగ వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రతి గ్రామంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ప్రచారం చేపట్టి సభలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండున్నర సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఖర్చు చేసిన నిధులు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై పూర్తి వివరాలను గ్రామ సభల్లో ప్రజలకు వెల్లడించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డు స్థాయిలో జరిగిన అభివృద్ధిని పారదర్శకంగా ప్రజల ముందుంచాలని, ప్రజలు ప్రభుత్వ పనితీరును అర్థం చేసుకునేలా వివరించాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా అమలు చేయబోయే పథకాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, భవిష్యత్‌లో అమలు చేయబోయే కార్యక్రమాలపై స్పష్టత ఇవ్వాలని చెప్పారు. రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాల కింద లబ్ధి పొందిన వారి పూర్తి వివరాలతో కరదీపికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి ఈ కరదీపికలను అందించాలని, లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించాలని ప్రత్యేకంగా సూచించారు. గ్రామ సభలను ప్రజల సమస్యల పరిష్కార వేదికగా మార్చాలని కలెక్టర్ పేర్కొన్నారు. సభలకు హాజరయ్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, అందిన ప్రతి అర్జీపై సమగ్రంగా స్పందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సభలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. టెంట్లు, షామియానాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ముఖ్యమంత్రి సందేశం వీక్షణ కోసం టీవీ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ సభను శ్రద్ధగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. సభలను ఉదయం 10 గంటలకు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, కార్యక్రమాన్ని నిమిషానికో ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని స్పష్టం చేశారు. సభలో జరిగే ప్రతి అంశం ముందుగానే ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులను హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నగేష్, డీపీవో యాదయ్యతో పాటు మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ కొత్త రుసుములు అమల్లోకి మీసేవ సేవలకు కొత్త రేట్లు పాత చార్జీలతో పోల్చవద్దని సూచన

### వినియోగదారులు సహకరించాలని జిల్లా మీసేవ అధ్యక్ష,కార్యదర్శుల విజ్ఞప్తి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ తాజా ఆదేశాల ప్రకారం,ఏప్రిల్ 1 నుంచి మీసేవ సేవలపై కొత్త చార్జీలు అమలులోకి వచ్చాయి. దీంతో గతంలో కంటే ప్రస్తుతం సేవల రుసుముల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. అందువల్ల వినియోగదారులు పాత చార్జీలతో పోల్చి సందేహాలు వ్యక్తం చేయకుండా,ప్రభుత్వం నిర్ణయించిన తాజా రుసుములను చెల్లించి సహకరించాలని జిల్లా మీసేవ అధ్యక్షులు సితారే క్లైవిన్ (రాజ్ ) విజ్ఞప్తి చేస్తున్నారు. "మేము నిన్నే అప్లై చేసాం,అంత ఛార్జ్ లేదు... మా ఫ్రెండ్స్, బంధువులు తక్కువ చెల్లించారు..."వంటి అపోహలు పెట్టుకోకుండా తాజా చార్జీలను గమనించి సేవలను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు. ఇదే సమయంలో, ఇన్నేళ్లుగా పెంపు లేకుండా ఉన్న మీసేవ సేవల చార్జీలను పెంచినందుకు,రాష్ట్ర ప్రభుత్వానికి మీసేవ కేంద్రాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త చార్జీలపై స్పష్టత వినియోగదారులు సహకరించాలని కోరారు

## కాళేశ్వరంలో సరస్వతి అంత్యపుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు కేటాయించిన పనులను సమన్వయంతో నిర్వహించి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు కూడా సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్,పీఆర్,విద్యుత్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు జరిగే గ్రామ సభలను విజయవంతం చేయండి

### మొగుళ్ళపల్లి ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్



**విజేత:మొగుళ్ళపల్లి :** నేడు గురువారం ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలను విజయం వంతం చేయాలని మొగుళ్ళపల్లి ఎంపీడీవో గొడిశాల సురేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, క్షేత్ర స్థాయిలో అభవృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి ప్రజా పాలన-ప్రగతి ప్రణాలిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని ఎంపీడీవో సురేందర్ గౌడ్ తెలిపారు. గ్రామ స్థాయి అభివృద్ధి ప్రాధాన్యత గుర్తించడం, ప్రజల భాగ్వామ్యాన్ని పెంచడం, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించడం గ్రామ సభల ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చేయాలని, వచ్చే వర్షా కాలంలో ప్రకృతి రక్షణకై ప్రతీ ఒక్కరూ కృషి చేసేలా..గ్రామంలో త్రాగు నీటిశాశ్వత పరిష్కారం కోసం..స్టీల్ బ్యాంక్ వాడి..ప్లాస్టిక్ వాడకుండా చూడాలన్నారు. అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని, సర్పంచ్ ల అధ్యక్షతన జరిగే గ్రామ సభల్లో అధికారులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, మహిళలు, గ్రామ ప్రముఖులు, యువకులు, విద్యార్థులు, ప్రజలు అందరూ గ్రామ సభల్లో పాల్గొనాలని, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు గ్రామ సభల్లో తమ అనుభవాలను పంచుకోవాలని ఎంపీడీవో సురేందర్ గౌడ్ కోరారు.

## జల వనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ని సన్మానించిన టీజీవో ఖమ్మం జిల్లా శాఖ



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం జిల్లా జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ గా సీఈ అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీ మంగళంపూడి వెంకటేశ్వరరావు కి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి, కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో కార్యవర్గ సభ్యులు, మేకల గోపాలకృష్ణ, మోదుగు వెంకటేశ్వర్లు, బి హరీష్, సతీష్, భాస్కర్, డాక్టర్ బూరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చలమల వెంకటేశ్వర్లు.**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి ఎయిడ్స్ వ్యాధి అవగాహన సదస్సు.**




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగము సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో జిల్లాస్థాయి ఎయిడ్స్ వ్యాధికి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చలమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సమాజంలో ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎవరికి వారు బాధ్య తాయుతంగా వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేష్ భవాని వ్యవహరించారు. ఎన్ఎస్ఎస్ రాష్ట్ర విభాగం నుండి నరసింహ గౌడ్ మాట్లాడుతూ... ఇటువంటి అవగాహన కార్యక్రమాలకు తమ సంస్థ నిరంతరం చేయూతనందిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాధిక మాట్లాడుతూ... ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల నుండి ప్రోగ్రాం అధికారులు, 300 మంది విద్యార్థులు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. వక్తృత్వం, పోస్టర్ ప్రదర్శనకు సంబంధించిన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఎన్జీవో సంస్థ ప్రతినిధి భవాని ఎయిడ్స్ రోగుల పట్ల సమాజం ఏ విధంగా వివరిస్తుందో వివరిస్తూ ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు పింగళి లక్ష్మీనరసింహారావు ఎయిడ్స్ వ్యాధికి సంబంధించిన సమగ్ర విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ చింతల రాకేష్ భవాని, డాక్టర్ రచన, వివిధ కళాశాల విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లా కో కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మెరుగు పెద్దయ్య యాదవ్



**విజేత.దేవరకొండ :** బాలల హక్కుల పరిరక్షణ వేదిక నల్లగొండ జిల్లా నేరేడు గుమ్మ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మెరుగు పెద్దయ్య యాదవ్ బుధవారం నల్లగొండ జిల్లా కో కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా మెరుగు పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన నాయకులు జాతీయ అధ్యక్షుడు ఆర్. వెంకట్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాన విద్య సామాజిక న్యాయం కోసం తెలంగాణ విద్య కమిషన్ సిఫారసుల ను అమలు చేయాలి అని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు వెంకటరెడ్డి. జిల్లా కన్వీనర్ మాధగోని యాదయ్య. కార్యదర్శి సామ్సన్.ఎర్ర శివరాజ్ వెంకటయ్య .కరుణాకర్ విజయలక్ష్మి .చిత్రా రంగారెడ్డి సోమని. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## రంజిత్ రెడ్డి మాతృమూర్తి పార్థ దేహానికి నివాళి అనిపించినా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి







**విజేత మహేశ్వరం :** హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో దశదిన కర్మ గుమ్మడవెల్లి, ఆకులమైలారంలో పార్టీ నాయకుల మృతికి సంతాపం మహేశ్వరం నియోజకవర్గంలో ఇవాళ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఉదయం తొలుత ఆర్కేపురం డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా బీజేపీ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. అనంతరం గుమ్మడవెల్లిలో జరిగిన ఉపసర్పంచ్ తమ్ముడి వివాహ శుభకార్యానికి కాంగ్రెస్ నేతలతో లక్ష్మారెడ్డి హాజరయ్యారు. తరువాత గుమ్మడవెల్లి, ఆకులమైలారంలో మృతి చెందిన పార్టీ నాయకుల పార్థీవదేహానికి నివాళులు అర్పించారు. హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో.. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాతృమూర్తి చంద్రకళ, దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులుదళారులను నమ్మి మోసపోవద్దు..

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట విక్రయించాలి ఎమ్మెల్యే జీఎస్సార్...**




**విజేత: మొగుళ్ళపల్లి / చిట్యాల:** జయ శంకర్ భూపాలపల్లి ని యోజకవర్గంలోని చిట్యాల, మొగుళ్ళ పల్లి మండల కేంద్రాలలో ఉన్న పి.ఏ.సి.ఎస్ ఆవరణలో మార్క్‌ఫెడ్ సహకారంతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు తమ పంటలను మధ్యవర్తుల వద్ద అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తూ,రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు సరైన ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గుతుందని, తద్వారా రైతుల ఆదాయం పెరిగే అవకాశముందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి , వైస్ చైర్మన్ ఎండీ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు , ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

## మహేశ్వరం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్

**మహేశ్వరం యూత్ అధ్యక్షుడిగా బదుర్ గూడెం పవన్**

**అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం**





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్, ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ , గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, అలాగే గ్రామ పెద్దల సహకారంతో మహేశ్వరం గ్రామాన్ని పార్టీ అభివృద్ధి పనులు చురుగ్గా చేపడతానని, పార్టీ ని ముందుకు తీసుకెళ్తామని టిఆర్ఎస్ పార్టీ నాయకులను గ్రామంలో ప్రతి ఒక్కరిని పార్టీ కోసం పనిచేసే విధంగా చూస్తానని పార్టీ బలోపేతం చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జూరాల రమేష్, వార్డ్ మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కర్రేళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ నందం, శివగంగ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, పోల్కం బాలయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కృష్ణ, కడమోని ప్రభాకర్, గ్రామ శాఖ నాయకులు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు,

## ప్రజాసేవకు 108 సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి

**నిర్వాణ అధికారి రాజబాబు**



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 108 అంబులెన్సు జిల్లా అంబులెన్స్ నిర్వహణ అధికారి రాజబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ 108 సేవలు ప్రజలకు అందుబాటులో సరైన టైంలో వైద్యం అందిస్తున్నారా లేదా 108 అంబులెన్స్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఒక ప్రాణాన్ని నిలబెట్టడం ఎంతో ముఖ్యం అనేది 108 సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు, అలాగే సిబ్బంది హాజరు వారి పనితీరు పరిశీలించారు, ఆక్సిజన్ సరఫరా విధానాన్ని పరిశీలించారు, మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అత్యవసర సమయంలో ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి పేషెంట్ వద్దకు చేరుకోవాలని సూచించారు సిబ్బంది కి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సురేందర్, షఫీ, పాల్గొన్నారు,

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయుల శిక్షణ ముగిసింద





**విజేత మహేశ్వరం :** మహేశ్వరంలో వైభవంగా బిజెపి శిక్షణ కార్యక్రమం మహేశ్వరం, ఏప్రిల్ 1: మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల "పండిత దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం" ఘనంగా ముగిసింది. పార్టీ బలోపేతం, కార్యకర్తల నైపుణ్యాల పెంపు మరియు సిద్ధాంతాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యదర్శి కొప్పు భాషా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో సన్నిహితంగా పనిచేయాలని సూచించారు. పాల్గొన్న నాయకులు ఈ శిక్షణ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకుడు మధ్య సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐల యాదయ్య గౌడ్, కుండే వెంకటేష్, పోతర్ల యాదవ్, దేశ నాయక్, కాసాని వెంకటేష్, వనంపల్లి శ్రవణ్, ఉపేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో బిజెపిని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని తీర్మానించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది,

## అదుపుతప్పి కారు బోల్తా...ఒకరికి తీవ్ర గాయాలు





**విజేత మామడ:** బుధవారం రోజున నిర్మల్ నుండి ఖానాపూర్ బయల్దేరుతున్న కారు మామడ శివారు ప్రాంతంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఖానాపూర్ పట్టణం శివాజీనగర్ కు చెందిన ఎలగందుల శ్రీనివాస్ (59) కు కాలుకు తీవ్ర గాయాలై, చేయి విరిగింది. ఆయనతో పాటు ఉన్న ప్రవీణ్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు కాల్ చేయడంతో పైలెట్ హఫీజ్, ఈఎంటి సురేష్ సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్316 వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయండి

**తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్**



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి వేడుకలను ఘనంగా విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల మేధావులు అభిమానులు నేడు 02/04/ 2026 రోజున ఉదయం 9 గంటలకు భూపాలపల్లి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద నివాళు లర్పించి సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆశయాలను కొనసాగించుట కొరకై అన్ని వర్గాల ప్రజలు మేధావులు రాజకీయ నాయకులు గౌడ బిడ్డలు అందరూ కలిసి అన్ని కులాలను కలుపుకొని విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆ ప్రకటనలో మనవి చేశారు. ఈ కార్యక్రమం తదనంతరం కలెక్టర్ ఆఫీస్ లో అధికారిక ప్రోగ్రామ్ నిర్వహించబడును కావున సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## అకాల వర్షాల దెబ్బ బజార్ హత్నూర్‌లో రైతుల ఆవేదన





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలు రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చాయి. ముఖ్యంగా మక్కా, జొన్న, గోధుమ పంటలు కోత దశలో ఉండగానే వర్షం కురవడంతో నీటిలో మునిగి పాడైపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు కోతకు సిద్ధంగా ఉండగా వర్షం రావడం వల్ల దిగుబడి తగ్గడంతో పాటు నాణ్యత కూడా దెబ్బతింటుందని వారు తెలిపారు. మండలంలోని పలుచోట్ల ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా పొలాల్లో నిల్వ ఉన్న పంటలు నేలకూలిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో గాలివాన తీవ్రంగా వీచడంతో చెట్లు విరిగి పడిపోయి రహదారులు మూసుకుపోయాయి. ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఒక పెద్ద చెట్టు కూలి జాతర్లకు వెళ్లే ప్రధాన రహదారికి అడ్డంగా పడటంతో కొంతసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు చెట్టును తొలగించి రహదారిని తిరిగి ప్రారంభించారు. ఇక గాలివాన తీవ్రతకు సొసైటీ బోర్డు ఒక ఆటోపై పడటంతో ఆ వాహనానికి నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదు. వర్షం తగ్గిన తర్వాత మండల ప్రజలు బయటకు వచ్చి పరిస్థితిని పరిశీలించగా పంటలతో పాటు ఆస్తి నష్టం కూడా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఇలాంటి అకాల వర్షాలు గతంలో కూడా ఆదిలాబాద్ జిల్లాలో నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా రబీ సీజన్‌లో కోత దశలో ఉన్న పంటలకు వర్షాలు పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. వరుసగా ప్రకృతి విపత్తులు రావడంతో రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టం అంచనా (పంచనామా) నిర్వహించాలని, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించాలని కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు రైతులను రక్షించే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## యుద్ధం ఆపాలి శాంతిని కాపాడాలి

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వమాత ప్రార్ధనలు**



**విజేత,దేవరకొండ :** దేవరకొండ పట్టణం లో ప్రజా సంఘాలా ఆధ్వర్యంలో యుద్ధాన్ని ఆపండి ప్రపంచం శాంతి ని కాపాడండి... అంటూ సర్వమతప్రార్ధన లు పూజారి కృష్ణమూర్తి మొహమ్మద్ అబ్దుల్ జబ్బార్ పాస్టర్ ప్రవీణ్ లు వారి వారి మతాను సారంగా ప్రపంచం శాంతి ని కోరుతూ ప్రార్ధనలు చేశారు ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకలు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయెల్ ఇరాన్ ల మధ్య యుద్ధం జరగడజం వాళ్ళ ప్రపంచం శాంతి కి భంగం కలుగుతుందో నిత్యఅవసర ధరలు పెరగడం సామాన్యుని పై భారం పడడం ప్రాణ నష్టం జరగడం వేల మంది చిన్నారులు బలిగావడం జరుగుతుంది. ప్రపంచశాంతిని కోరుతూ రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మాణం చేసిపార్లమెంట్ ద్వారా ఐక్యరాజ్య సమితి కి ప్రపంచ శాంతి దృష్ట్యా యుద్ధాన్ని ఆపే దిశా గా ఛర్య లు చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త బి. సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ యం. డి.రంజాన్ బేగ్ పున్న వెంకటేష్ నేతసర్పంచ్ కొర్ర రాంసింగ్ శివ గౌడ్ గడ్డం బిక్షమయ్య అబ్దుల్ రజాక్ మెరుగు శ్రీను పున్న బిక్షమయ్య నక్క వెంకట్ నూనె సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరంలో జిమ్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ బిల్డింగ్ 2వ అంతస్తులో సీతారాం నాయక్, నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్రం ది రియల్ జిమ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి, సీతారాం నాయక్, శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా యువతకు ఆరోగ్యంగా ఉండాలి ప్రతి ఒక్కరూ జిమ్ కు వచ్చి, ఉదయం సాయంత్రం జిమ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఎస్ వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ విద్యా విధానం




**అక్షర ఆదిలాబాద్ ప్రతినిధి :-** రెబ్బెన ఎస్ వి పాఠశాలలో ప్రతి విద్యార్థికి బోధన అర్థమయ్యే విధంగా ఉండాలి, పై చదువుల కోసం దేశంలో ఎక్కడికి వెళ్లినా చదువులో ముందుండాలనే ఆలోచనతో ఎస్ వి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ డీకొండ సంజీవ్ కుమార్. కొత్త విద్యా విధానాలను పిల్లలకు అందించాలననె ఉద్దేశంతో వచ్చే ఏడాది నుండి లక్నో విద్య విధానం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందినవారితో హిపత్ కరికులన్ విద్యా విధానాన్ని రెబ్బెన ఎస్ వి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా విధానం వల్ల ప్రతి విద్యార్థికి ఒత్తిడి లేని విద్యతోపాటు గణితం, భాష వెనక ఉన్న తర్కాన్ని స్వయంగా నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. చదువు వేగవంతం చేస్తూ ప్రతి విద్యార్థికి స్పష్టంగా అర్థమయ్యేలా రూపొందించబడిందని అన్నారు. ఈ విద్యా విధానం వల్ల ట్యూషన్ అవసరం లేకుండా స్వయంగా చేసుకునేలా ఉంటుందని అన్నారు ఎ వి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 21 దశబ్దానికి అనుగుణంగా అప్డేట్ చేయబడిన హిపత్ విద్యా విధానాన్ని ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నామని ప్రిన్సిపల్ డి. సంజీవ్ కుమార్ అన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త పొడి చెత్త పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు గ్రామ కార్యదర్శి తో కలిసి గ్రామంలో పరిశుభ్రంగా విధులను ఉంచుకోవాలని చెప్పారు అదేవిధంగా పరిశుభ్రంగా లేకపోతే మనకు అనారోగ్యాల పాలై టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,

## మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ సంపత్ రావు



**విజేత:మొగుళ్ళ పల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను భూపాలపల్లి డీఎస్పి సంపత్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితులను సమీక్షించారు. అనంతరం రికార్డులు, కేసుల పురోగతి, పెండింగ్ కేసులు మరియు విచారణ విధానాలను పరిశీలించి..పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. విధి నిర్వహణలో క్రమశిక్షణను పాటిస్తూ పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడంతో పాటు మహిళలు, వృద్ధులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ కోసం పహారా వ్యవస్థను బలోపేతం చేయాలని, సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తరించాలని ఎస్ఐ ముప్పు సురేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు బట్టు రవీందర్ కుమార్తె శ్రీహిత వెడ్స్ శ్రీకాంత్ వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులు ఆనందంగా, ఐశ్వర్యంగా, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తుమ్మలూరు లో పర్యటించిన అధికారులు





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరుగ్రామపంచాయతీ పరిధిలో ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి సుభాషిణి రెడ్డి, అడిషనల్ డీఆర్డీఓ గ్రామాన్ని పర్యటించారు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన, గ్రామంలోని నర్సరీ, రహదారులు, టీకేపీ పనులు, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త వర్గీకరణ కేంద్రం, పిపివి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పీహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను సమగ్రంగా పరిశీలించారు,ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు అనంతరం ఎంపీడీఓ , ఎమ్మార్వో , శ్రీప్రకృతి బిల్డింగ్ ,న్రేగ్స్ ఆఫీస్ నందు పెండింగ్ పనులు, సానిటేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు,ఈ పరిశీలనలో అడిషనల్ డీఆర్డీఓతో పాటు ఎంపీడీఓ శైలజా రెడ్డి, డీఎల్పీఓ శ్రీ సాంబి రెడ్డి, ఎంపీవో రవీందర్ రెడ్డి, ఏపీఓ పరిమళ, ఈసీ, టీఏలు ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పంచాయతీ కార్యదర్శి, అలివేలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## కొండాయిలుపల్లిలో పంపు మోటర్ల దొంగతనం రైతుల్లో ఆందోళన




**విజేత నల్లబెల్లి :** పంటపొలాల్లో కష్టపడి పంటలు పండిస్తున్న రైతులకు దొంగలు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నారు. నల్లబెల్లి మండలం కొండాయిలుపల్లి గ్రామంలో వ్యవసాయ పంపు మోటర్లు, స్టార్టర్లు దొంగిలించబడిన ఘటన కలకలం రేపింది.గ్రామానికి చెందిన పెంతల వనమ్మ, కొలగాని సదయ్య, ముసుకు చిన్న కొమురెల్లి తమ వరి పొలాల్లో అమర్చుకున్న మోటర్లు కనిపించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబెల్లి--కొండాయిలుపల్లి రహదారి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి వద్ద నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన మోటర్లు ఒక్కసారిగా మాయమవడంతో రైతులు షాక్‌కు గురయ్యారు. దొంగిలించిన ఒక్కో మోటార్ విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ ఘటనపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.పంటల కీలక దశలో ఇటువంటి దొంగతనాలు జరగడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామ పరిసరాల్లో రాత్రి పహారా పెంచాలని, దొంగలను త్వరగా పట్టుకోవాలని రైతులు పోలీసులను కోరుతున్నారు

## నల్లబెల్లి మండలంలో ప్రజా పాలన రేపు ప్రగతి గ్రామ సభలు ఎంపీడీవో శ్రీనివాసరావు




**విజేత నల్లబెల్లి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన--ప్రగతి గ్రామ సభలు ఏప్రిల్ 2 ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు నల్లబెల్లి ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ సభల ప్రధాన ఉద్దేశ్యం.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఐదు వందలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై అధికారులు సమాచారాన్ని అందించనున్నారు.గ్రామ అభివృద్ధి అంశాలు, లబ్ధిదారుల అభిప్రాయాలు, ప్రజల సూచనలు స్వీకరించబడతాయి. మండల ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు

## ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం



**విజేత నల్లబెల్లి :** గ్రామపంచాయతీ ఆవరణంలో శాసన మండలిలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవం కోసం వినిపించిన మాటలకు గుర్తింపుగా విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం తమ జీవితం పణంగా పెట్టి ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయిన ఉద్యమకారుల కోసం 250 గజాల స్థలం, ప్రతినెల 25 వేల రూపాయల భృతి కల్పించాలని శాసన మండలిలో చేసిన ప్రసంగం పట్ల సానుభూతి వ్యక్తమైంది. దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొని, ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరులు, నష్టపోయిన యోధుల గౌరవరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ఉద్యమకారుల్ని ఆదుకోవడం రాష్ట్రానికి గౌరవం తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరికి రత్నం, పులి రమేష్ గౌడ్, ప్రకాష్, అనిల్, బొట్ల దయాకర్, పెద్ద బోయిన రాజన్న రాజు, మామిళ్ల పెద్ద ఐలయ్య, బొట్ల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి కి దూరంగా ఉండాలి. ఎస్సై



**విజేత తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామ శివారులో అక్రమంగా గంజాయిని కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి మాదాపూర్ గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి దగ్గర ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద సుమారు 200 గ్రాముల గంజాయి దొరికిందని, సదర్ నిందితులు అట్టి గంజాయిని కలకత్తా నుండి కొనుగోలు చేసి మాదాపురం కు తరలించి అమ్ముతున్నారని అన్నారు. యువత గంజాయి కి దూరంగా ఉండాలని గంజాయి తాగే వారిపట్ల అమ్మేవారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్ఐ తక్యుద్దీన్ అన్నారు నిందితులు ఒగ్గు బాబు జూకంటి సత్యం, ఒగ్గు నవీన్ కుమార్ జూకంటి శివకుమార్ దిరావత్ దేవేందర్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద ఫ్యాషన్ మోటార్ సైకిల్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు

## ట్రయల్ రన్ తో మేడపల్లి ఎడమ కాలువలో గోదావరి జలాలు నర్సంపేట నియోజకవర్గ రైతాంగానికి కొత్త పుంతలు



**విజేత నల్లబెల్లి :** మేడపల్లి ఎడమ కాలువలోకి గోదావరి నీరు చేరడం నల్లబెల్లి--నర్సంపేట పరిసర రైతాంగానికి ఆనందాన్ని నింపింది. ములుగు జిల్లా కేంద్రంలోని దేవాదుల పంప్ హౌస్ నుంచి ట్రయల్‌రన్‌లో ఎత్తిపోతల ద్వారా వచ్చిన నీరు రంగాయ చెరువులోకి చేరి, అక్కడి నుంచి ఎడమ కాలువ దారిగా గత రెండు రోజులుగా వేగంగా సాగుతోంది.కాలువలు సిద్ధమైనా ఏళ్లుగా నీటికి నోచుకోని సుమారు 2000 ఎకరాల పంటలకు ఇప్పుడు పునర్జీవం లభించబోతోంది. ఇటీవల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించిన రాస్తారోకో అనంతరం అధికారులు వెంటనే కదిలి నీటి విడుదల చేపట్టడం రైతుల్లో నమ్మకాన్ని పెంచింది. ఈ నీరు మేడపల్లి ఊర చెరువు, చిన్న గొల్లపల్లి, దబిడిపేట పెద్ద చెరువు, అశోక్ నగర్--దూసముద్రం శివారు చెరువులు, నర్సంపేట మండలం ఇటకాలపల్లి వరకు వస్తుండడంతో రైతుల ముఖాలు చిగురుస్తున్నాయి.ఎండిపోతున్న పొలాలు నీటిని తాగి మళ్లీ చిగురించనుండగా, నర్సంపేట నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలన్న పెద్ది సుదర్శన్ రెడ్డి కల సాకారం అవుతోంది. గోదావరి జలధారలు చేరిన ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని రైతుల హృదయాల్లో కొత్త ఆశలు మొలుస్తున్నాయి

## 10వ వార్డులో డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం




**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని 10వ వార్డులో బుధవారం నాడు జరుగుతున్న డ్రైనేజీ శుభ్రత పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రెహానా కమల్ పాషా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగునీరు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ప్రవహించేలా డ్రైనేజీలను తరచూ శుభ్రపరచాలని సంబంధిత సిబ్బందికి ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు మున్సిపాలిటీ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వార్డుల్లో ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి స్వాతి గోపాలరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భాస్కర్ రావు పాల్గొన్నారు. వారు డ్రైనేజీ పనుల నాణ్యతను పరిశీలించి, స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో నేడు వార్డు సభలు

లబ్ధిదారుల నుండి అప్లికేషన్లు స్వీకరణ

చైర్మన్ వడ్లూరి సరితా శ్రీనివాస్




**విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14వార్డు లలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సభలు నిర్వహించనున్నట్లు చొప్పదండి పట్టణం మున్సిపాలిటీ చైర్మన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ వెల్లడించారు. ఈ వార్డ్ సభలు ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు వార్డులలో కేటాయించబడిన స్థలాలలో, ఒకటో వార్డు కు సంబంధించి వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500కి గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై వివరాలు తెలియజేస్తూ కొత్తగా లబ్ధిదారుల నుండి అప్లికేషన్లు తీసుకుంటున్నామని తెలిపారు. వార్డు సభల్లో వార్డు కౌన్సిలర్లు,వార్డు ఆఫీసర్, ఆశా వర్కర్, రిసోర్స్ పర్సన్లు అందుబాటులో ఉంటారని అన్నారు,వార్డు సభల్లో అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితి, లబ్ధిదారుల అభిప్రాయాలు, ప్రజల సూచనలు వంటి అంశాలపై చర్చిస్తామని తెలిపారు .

# ఆర్టీసీని బలోపేతం చేస్తూనే 'మహాలక్ష్మి' పథకం అమలు ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్




**విజేత, సత్తుపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం 'మహాలక్ష్మి' మహిళా సాధికారతకు దోహదపడుతోందని సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేస్తూనే ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా మైలురాయి సాధించిన సందర్భంగా బుధవారం మహిళా ప్రయాణికుల మధ్య ఘనంగా సంబరాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించి ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఉచిత ప్రయాణానికి సంబంధించిన చార్జీలను ప్రభుత్వం సమయానికి ఆర్టీసీకి చెల్లిస్తూ సంస్థను బలోపేతం చేస్తోందని చెప్పారు. ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి మహిళలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తోందని, బస్సు చార్జీలలో ఆదా అయ్యే డబ్బును కుటుంబ అవసరాలకు వినియోగించుకునే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చిన తరువాత మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలపర్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణికులు పథకం తమకు కలిగిస్తున్న లాభాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మహిళలతో కలిసి భారీ కేక్ కట్ చేసి, దీర్ఘకాలంగా బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎండి. రిహానా కమల్ పాషా, కౌన్సిలర్లు విరివాడ అపర్ణ, ఎండి. నసీమా షరీఫ్, ఉప్పు నాగమణి, మట్టా దేవమణి, కాంగ్రెస్ నాయకుడు గాదె చెన్నారావు, ఆర్టీసీ డీఎం గురిజాల లక్ష్మీనారాయణ, మెకానికల్ ఇంజనీర్ సిలివేరు సాహితీ, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు, ప్రయాణికులు పాల్గొన్నారు

# అమరావతి అంశంపై మాజీ సీఎం వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**విజేత జీలుగుమిల్లి :** లోక్ సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం ఆశ్చర్యకరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతిపై అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు. అమరావతి నిర్మాణంపై భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాల్సింది పోయి బయట మాట్లాడడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని సూచించారు. అసెంబ్లీలోకి రాకుండా బయట ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. రాష్ట్రానికి రాజధాని అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పడం, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం పరస్పర విరుద్ధమని విమర్శించారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి కొత్త పేర్లతో సూచనలు చేయడం అసంబద్ధమని వ్యాఖ్యానించారు. జగన్ వ్యవహారం చూస్తుంటే బాధ్యత లేకుండా మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని అన్నారు. ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డులు కనిపించకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, "అడవి తల్లి బాట" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రెస్ మీట్‌ల తర్వాత రాష్ట్రాన్ని వదిలి వెళ్లే నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు. అమరావతి అభివృద్ధి వేగం పెరుగుతుండటంతో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మూడు ప్రాంతాల పేరుతో మళ్లీ రాజకీయ నాటకాలు మొదలుపెట్టడం రాష్ట్రానికి మంచిది కాదని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు



గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

# ఘనంగా.జనసేన కార్యకర్త వివాహ వేడుక

## వివాహ వేడుకకు హాజరైన గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు దిరిసిన ఫాతిమా రాణి



**విజేత గోపాలపురం;** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం చీపురుగూడెం జనసేన కార్యకర్త తలంశెట్టి నాగేంద్ర వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకురాలు దిరిశిన ఫాతిమా రాణి. వీరి వెంట ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు కవులూరు సత్తిబాబు , దేవరపల్లి గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు , దేవరపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శులు జాజిమొగల శ్రీనివాస్ సూరిశెట్టి బాలు , చీపురుగూడెం అధ్యక్షులు వరుణ్ కుమార్ , కొత్తపల్లి హరిబాబు బాలాజీ పెద్దిరెడ్డి డిపి. నాయుడు, గుండుగొలనుకుంట సొసైటీ అధ్యక్షులు అద్దంకి శేఖర్ , సనారీ , గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ధాన్యం విక్రయాల్లో మోసపోవద్దు

## రైతులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి



**విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** రబీ సీజన్‌లో పండించిన ధాన్యానికి ప్రభుత్వం కల్పిస్తున్న కొనుగోలు సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. మండలంలోని ముదునూరు లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నా రు. దళారులను నమ్మి మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం అమ్మకాలు జరపాలని ఆయన కోరారు. రవాణా, హమాలీ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని, నాణ్యమైన గోనె సంచులను మిల్లర్ల ద్వారా సేకరించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలోనే తేమ పరీక్షలు నిర్వహించి, రైతులకు ఇబ్బంది లేకుండా ట్రక్ షీట్లు జనరేట్ చేయాలని స్పష్టం చేశారు. అనంతరం భూసార పెంపు కోసం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఇదే వేదికపై 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్ సునీల్ కుమార్ , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హోమియోపతి వైద్యంపై అవగాహన ర్యాలీ




**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** స్థానిక ఏ.ఎస్.ఆర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీ, ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ప్రపంచ హోమియో పతి అవగాహన వారోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. భారతీయ హోమియోపతి సాంప్రదాయ జ్ఞానం నుండి స్పష్టమైన విజ్ఞానం వరకు అనే ఇతి వృత్తంతో నిర్వహించిన ఈ భారీ ర్యాలీని ఆధ్యాత్మిక పీఠాధిపతి సద్గురు డాక్టర్ ఉమర్ ఆలీషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కోసం శారీరక, ఆధ్యాత్మిక సమతుల్యత అవసరమని, గ్రామీణ ప్రజలకు హోమియోపతి సురక్షితమైన చవకైన వైద్యమని పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఆకుల విజయ్ వర్ధన్ ఆధునిక పరిశోధనల ద్వారా రోగులకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడు తూ పట్టణంలోని ప్రజలందరూ ఈ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సాగిన ఈ ర్యాలీలో డీఎస్పీ డి. విశ్వనాథ్, డాక్టర్ ఆనంద కుమార్, ప్రొఫెసర్ రవికిరణ్ శాస్త్రి సహా వందలాది మంది విద్యార్థులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఏప్రిల్ 7వ తేదీ వరకు కొనసాగే ఈ ఉత్సవాల్లో భాగంగా పది ప్రాంతాల్లో చక్కెర, కొలెస్ట్రాల్, థైరాయిడ్ మరియు ఎముకల సాంద్రత పరీక్షలతో కూడిన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు







**విజేత. నల్లజర్ల ;** తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్‌లు పంపిణీ చేసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పదవ తరగతి వొకేషనల్ పరీక్ష



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలంలోని జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ వొకేషనల్ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైంది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద సిబ్బంది విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోఏ ఎస్సై హిమాచలపతి హెడ్ కానిస్టేబుల్ జి. మోహన్ లత,మహిళా పోలీస్ లు, వైద్య సిబ్బంది 144 సెక్షన్ అమలు చేసి పోలీస్ బందో బస్త్ ఏర్పాటు చేయడంతో పరీక్ష సజావుగా కొనసాగుతున్నాయి.జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు పరీక్ష కేంద్రాలు వద్ద ఇన్విజిలెటర్లకు, సిబ్బంది విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా హెచ్ ఎం చిట్టిబాబు ఏర్పాట్లు చేశారు.

# ఇండియన్ డిజిటల్ కళాశాల ప్రారంభం





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** గణపవరం మండలం సరిపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ డిజిటల్ స్కూల్ , జూనియర్ కళాశాల ను డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చటి పొలాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు ఒత్తిడి లేని చదువులను అందించడం సంతోషకరమ న్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించాల ని, నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా వారికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని సూచించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకునేలా యాజమాన్యం కృషి చేయాలని ఆయన ఆకాం క్షించారు. ?విద్యాసంస్థల చైర్మన్ తోట భాస్కర్ రావు మాట్లాడు తూ పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్యతో పాటు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఈ ఏడాది నుంచి జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులను అందుబాటులోకి తెచ్చామని, నిడమర్రు, ఉండి, పెంటపాడు వంటి పరిసర ప్రాంతాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు డైరెక్టర్ వీరప్రసాద్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పాఠశాల పరిసరాలలో సిగరెట్లు గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు...



**విజేత, తరిగొప్పుల :** పాఠశాల పరిసరాలలో సిగరెట్లు, గుట్కాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవనీ ఎస్సై గూగులోతు శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో నీ పీఎం శ్రీ ఉన్నత పాఠశాల పరిసరాలలోనీ కిరాణా షాపులను సిబ్బందితో కలసి తనిఖీ చేశారు . ఈ సందర్భంగా సిగరెట్లు గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అట్టి షాపులు నడుపుతున్న ఇద్దరి వ్యక్తులు పుప్పాల లక్ష్మి, జంగిలి రవి ల పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీదేవి తెలిపారు.

# నల్లబెల్లి మండలంలో రేపు గ్రామ సభలు



**విజేత నల్లబెల్లి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ గ్రామ సభలు ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు ఆయా గ్రామాల్లో నిర్వహించబడనున్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించడం ఈ సమావేశాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500కి గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, శ్రీ కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలపై వివరాలు తెలియజేయనున్నారు. గ్రామ సభల్లో గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితి, లబ్ధిదారుల అభిప్రాయాలు, ప్రజల సూచనలు వంటి అంశాలపై చర్చించనున్నారు.

# చేగొండపల్లిలో ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**విజేత పోలవరం :** పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామం వార్డు నెంబర్ 1లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేశారు. అందుకున్న వృద్ధులు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి అర్హుడికి సమయానికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనసేన నాయకులు సత్తిబాబు, తుర్రము రమేష్ , సచివాలయ సిబ్బంది కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని గ్రామస్థులు తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్ ఐ వి.క్రాంతికుమార్





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం అంకంపాలెం గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న పోలీస్ సిబ్బంది. ఒక్కో బస్తా 50 కిలోలచొప్పున 60 బస్తాలు తరలిస్తున్నట్టు సమాచారం. కొయ్యలగూడెం పౌల్ట్రీ ఫార్మ్ తరలిస్తున్నరాని సమాచారం.

# నగర పంచాయతీ మాజీ చైర్పర్సన్ దంపతులకు ఘన సన్మానం





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** పట్టణంలోని స్థానిక శ్రీ కామాక్షి కార్పెంటర్ కార్యాలయంలో అధ్యక్షుడు సేనాధిపతి రాజబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు.అనంతరం నగర పంచాయతీ మాజీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య దంపతులకు పదవీకాలం ముగిసిన సందర్భంగా యూనియన్ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని,కార్పెంటర్ యూనియన్ సభ్యులు అందరికీ నా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొమ్మోజు తాతాచార్యులు,సెక్రెటరీ దుద్దుపూడి ఏసు, కార్యవర్గ సభ్యులు జామి రాజు,జామి శ్రీను, సంఘ పెద్దలు జామి ఆదినారాయణ, సింహాద్రి బ్రహ్మం,కిల్లంపల్లి శ్రీను, ఇంజరుపు ప్రసాదు,చిట్టిమోజు త్రిమూర్తులు,తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కంటి పరీక్షలతో గుండె ఆరోగ్యాన్ని పసిగట్టొచ్చు..!



సాధారణ కంటి పరీక్ష సైతం ఓ వ్యక్తి గుండె ఆరోగ్యంపై కీలక సంకేతాలను ఇస్తుందని తేలింది. కెనడాలో నిర్వహించిన పరిశోధనలో శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. రెటీనాలోని చిన్న రక్తనాళాలను ప్రత్యేక స్కాన్‌లతో పరిశీలిస్తే, శరీర మొత్తం రక్తనాళ వ్యవస్థ పరిస్థితి, శరీరం ఎంత వేగంగా జీవ సంబంధమైన వృద్ధాప్యం స్థితిని అంచనా వేయవచ్చని తేల్చారు. ఈ పరిశోధన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' పత్రికలో వెల్లడయ్యాయి. మెక్‌మాస్టర్ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మేరీ పిగెర్ వివరిస్తూ.. 'మన రక్తప్రసరణ వ్యవస్థను బయట నుంచి నేరుగా గమనించడానికి అవకాశం ఇచ్చే ఏకైక భాగం కంటి రెటీనా. అక్కడ కనిపించే నాళాల్లో మార్పులు, శరీరంలోని ఇతర సూక్ష్మ నాళాల పరిస్థితిని కూడా ప్రతిబింబిస్తాయి' అని తెలిపారు. అధ్యయనం కోసం 74,000 మందికి పైగా వ్యక్తుల రెటీనా చిత్రాలు, వారి జన్యు వివరాలు, రక్త నమూనాలు విశ్లేషించారు. రక్తనాళాల శాఖలు తక్కువగా, సూటిగా కనిపించే రెటీనా నిర్మాణం ఉన్నవారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటమే కాకుండా, వృద్ధాప్య ఛాయలు కూడా వేగంగా కనిపించినట్లు గుర్తించారు. ప్రస్తుతం గుండె సమస్యలు, స్ట్రోక్, డిమెన్షియా వంటి వయస్సుతో పెరిగే వ్యాధులను గుర్తించడానికి పలు పరీక్షలు అవసరం అవుతాయి. కానీ భవిష్యత్‌లో ఒక్క రెటీనా స్కాన్‌తోనే ఈ రిస్క్‌ను త్వరగా అంచనా వేసే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. అయితే దీన్ని వైద్యపరంగా పూర్తిగా ఉపయోగించే ముందు మరిన్ని పరిశోధనలు అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే, రక్తంలో ఉన్న బయోమార్కర్ల విశ్లేషణలో రెటీనా నాళాల్లో మార్పులకు కారణమవుతున్న రెండు ప్రధాన ప్రోటీన్లు కూడా గుర్తించారు. ఎంఎంపీ12 (%వీఫీ%12), ఐజీజీ-ఎఫ్‌సీ రిసెప్టార్2బీ (%×స్త్ర+-ఖీఏ =వఏవజ్ఞ్‌శీతీ 2దీ%) అనే ఈ ప్రోటీన్లు వాపు, రక్తనాళాల వృద్ధాప్యాన్ని పెంచుతాయని తేలింది. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ మేరీ పిగెర్ మాట్లాడుతూ.. ఈ సమాచారంతో రక్తనాళాల వృద్ధాప్యాన్ని తగ్గించే కొత్త ఔషధాల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని.. గుండె సంబంధిత వ్యాధుల భారాన్ని కూడా తగ్గించగలుగుతామన్నారు.

## గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు.. లేదంటే బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం..



గర్భం దాల్చిన మహిళలు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాలన్న విషయం అందరికీ తెలిసిందే. వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆ ఆహారం శిశువు ఎదుగుదలకు, పుట్టుక లోపాలు రాకుండా ఉండేందుకు సహాయం చేయాలి. అలాంటి ఆహారాన్నే గర్భిణీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారి ఆహారంపై వైద్యులు, పోషకాహార నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అయితే గర్భిణీలు కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం పూర్తిగా మానేయాలి. లేదంటే శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పుట్టుక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు ఏ ఆహారం తీసుకోవాలనుకున్నా డాక్టర్ సలహా పాటిస్తే ఉత్తమం. లేదా పోషకాహార నిపుణులను సైతం సంప్రదించవచ్చు.

### రెడీ టు ఈట్ ఫుడ్స్..

గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను అసలు తినకూడదు. తింటే వారికి పుట్టబోయే పిల్లలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. రెడీ టు ఈట్ ఫుడ్ అంటే ప్యాక్‌లో ఉండే ఆహారాలకు కొద్దిగా నీళ్లు కలిపి లేదా వేడి చేసి లేదా నూనె కలిపి వండేవి అన్నమాట. అలాంటి ఆహారాలను కేవలం కొన్ని నిమిషాల్లోనే వండవచ్చు. అలాంటి ఆహారాలనే తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక గర్భిణీలు చేపలు, రొయ్యలను తినడం మానేయాలి. ఎందుకంటే అవి సీ ఫుడ్ జాబితాకు చెందుతాయి. ఆ ఆహారంలో పాదరసం అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ఆహారాలు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిది.

### పచ్చి కోడిగుడ్లు..

గర్భిణీలు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కూడా తినకూడదు. అలాంటి ఆహారాలను తప్పనిసరిగా తినాల్సి వస్తే కచ్చితంగా బాగా ఉడికించి తినాలి. కీమా రూపంలో తీసుకుంటే మేలు జరుగుతుంది. గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ కోడిగుడ్లను పచ్చిగా తినకూడదు. అలాంటి గుడ్లలో సాల్మొనెల్లా బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. ఇది తల్లికి, శిశువుకు ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కనుక పచ్చి గుడ్లను తినకూడదు. బాగా ఉడకబెట్టిన గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఇవి అనేక పోషకాలను అందిస్తాయి. గర్భం దాల్చిన మహిళలు టీ, కాఫీలను అధికంగా తాగకూడదు. వీటిల్లో ఉండే కెఫీన్ ఆరోగ్యానికి హాని చేస్తుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యంపై కెఫీన్ దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక టీ, కాఫీలను అతిగా సేవించకూడదు.

### మొలకలు..

గర్భిణీలు మొలకెత్తిన గింజలను తినవచ్చు. కానీ నేరుగా తినకూడదు. మొలకల్లో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉంటుంది. కనుక వాటిని శుభ్రంగా కడిగి పెనంపై కాస్త వేయించి తింటే మేలు జరుగుతుంది. మొలకలకు కాస్త నెయ్యి కలిపి తింటే ఇంకా ఎంతో ఉపయోగం ఉంటుంది. గర్భిణీలు పాలను తాగే విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. పాలను బాగా మరిగించి తాగాల్సి ఉంటుంది. లేదంటే సరిగ్గా జీర్ణం కావు. పాలను తాగితే అందులో చక్కెర కలపకుండా తాగాలి. అవసరం అనుకుంటే డాక్టర్ సూచన మేరకు అందులో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇక ప్యాకెట్లలో అమ్మే పండ్ల రసాలను సైతం గర్భిణీలు తాగకూడదు. వీటిల్లో ఉండే రసాయనాలు బిడ్డ ఆరోగ్యపై ప్రభావం చూపిస్తాయి. కనుక పండ్ల రసాలను సేవిస్తే ఇంట్లోనే సహజసిద్ధంగా తయారు చేసి తాగాలి. ప్యాకెట్లలో ఉండేవి తాగకూడదు. ఇక గర్భిణీలు మద్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ సేవించకూడదు. ఇది బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలాగే కూరగాయలను బాగా కడిగి వండిన తరువాతే తినాలి. జంక్ ఫుడ్‌ను పూర్తిగా మానేయాలి. ఇలా ఆహారం విషయంలో గర్భిణీలు జాగ్రత్తలు పాటిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. పుట్టుక లోపాలు లేకుండా జన్మిస్తారు.

## అమెరికాలో పెరిగిన ధరలు.. సుంకాలు తొలగించిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాలు విధించి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్.. ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇటీవల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడం కూడా ట్రంప్ దిగి రావడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ఎట్టకేలకు దిగొచ్చిన ట్రంప్. గొడ్డు మాంసం, కాఫీ, అరటి పండ్లు, నారింజ, పండ్ల రసం లాంటి పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. పలు దేశాలపై భారీగా సుంకాలు విధించినప్పటికీ ఆ ప్రభావం వినియోగదారులపై పడదని ఇంతకాలం ట్రంప్ చెబుతూ వచ్చారు. కానీ గొడ్డు మాంసం ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది. ఎన్నికల్లో తమ ప్రతాపం చూపించారు. అమెరికాకు బ్రెజిల్ నుంచి భారీగా గొడ్డు మాంసం ఎగుమతి అవుతుంది. బ్రెజిల్‌పై కూడా ట్రంప్ భారీ సుంకాలు విధించారు. దాంతో గొడ్డు మాంసం ధర భారీగా పెరిగిపోయింది. వినియోగదారుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ట్రంప్ దిగొచ్చారు. గొడ్డు మాంసంతోపాటు పలు ఆహార ఉత్పత్తులు, ఎరువులపై సుంకాలను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# పత్తి రైతు మెడకు సీసీఐ కొత్త ఉరి



రైతును రాజును చేస్తామని, అన్నదాతల వల్లనే దేశం సుభిక్షంగా ఉందని మన దేశంలో పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ,వాస్తవికంగా రైతుల సంక్షేమం విషయానికి వచ్చేటప్పటికి పాలకులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రైతులకు మేలు కలిగించే పథకాలను, ఆలోచనలను అమలు చేయడానికి ఏండ్లకేండ్లు కాలయాపన చేసే ప్రభుత్వాలు.. ఆంక్షలు, కొర్రీల విషయంలో మాత్రం క్షణకాలంపాటు కూడా ఆలోచించడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనలే అందుకు తాజా నిదర్శనం. పత్తి కొనుగోళ్ల విషయంలో నూతన నిబంధనలు తీసుకురావడానికి సీసీఐ చెప్పిన కారణం అత్యంత హాస్యాస్పదంగా, అసహ్యంగా నూ తోస్తున్నది. పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లు లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టడానికే నూతన నియమాలు, నిబంధనలను తీసుకొచ్చినట్టు సీసీఐ చెప్తున్నది. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసినట్టుగా ఉన్నది సీసీఐ తీరు. మన దేశంలో పత్తి కొనుగోళ్లు, పత్తికి మద్దతు ధర కల్పించడం, ధరల స్థిరత్వం, పత్తి పరిశ్రమలను బలోపేతం చేయడం కోసం 1970లలో భారత ప్రభుత్వం సీసీఐని ఏర్పాటు చేసింది. రైతులకు మేలు చేయడానికే దీన్ని స్థాపించారని అందరూ భావిస్తారు. కానీ, వాస్తవానికి ఆ సంస్థ ఎన్నడూ రైతులకు లాభం చేకూర్చే పనికి నిజాయితీగా పూనుకోలేదు. తద్విరుద్ధంగా రైతులకు నష్టాలు చేసే ప్రతిపాదనలనే ఎక్కువసార్లు ప్రవేశపెట్టి రైతుల నడ్డి విరగ్గొడుతున్నది. ప్రభుత్వాలు తప్పించుకోవడానికి, తమపై నిందరాకుండా చూసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఓ అధికార దళారి వ్యవస్థనే ఈ సంస్థ.

జూలైలో 2025-26 (అక్టోబర్ %-% సెప్టెంబర్) సీజన్ కోసం పత్తి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని ఇటీవల సీసీఐ ప్రకటించింది. వివిధ రకాలుగా పత్తి నాణ్యతను వర్గీకరించి మద్దతు ధరలను నిర్ణయించింది. దీంట్లో ప్రధానంగా మీడియం స్టాప్ కాటన్‌కు క్వింటాలుకు రూ.7,710, లాంగ్ స్టాప్ కాటన్‌కు రూ.8,110 మద్దతు ధరను ప్రకటించింది. అయితే, గతంలో ఒక ఎకరాకు 12 క్వింటాల కంటే ఎక్కువ పత్తిని కొనుగోలు చేయలేమని చెప్పిన సీసీఐ.. ఇప్పుడు తీరా మార్కెట్లకు పత్తి చేరుకుంటున్న సమయంలో ఏకంగా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనుగోలు చేయబోమని కొత్త నిబంధనను తీసుకువచ్చింది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. జిన్నింగ్ మిల్లుల అవినీతి కథ చెప్తూ రైతుల మెడకు ఉరితాళ్లు పేనుతున్నది. అంతేకాదు, పత్తిలో 8 లేదా అంతకంటే తక్కువ శాతం తేమ ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని అంటున్నది. లేదంటే తక్కువ ధర వస్తుందని సెలవిచ్చింది. ఈ నిబంధనలను సమర్థించుకోడానికి సీసీఐ కొత్త పాట పాడుతున్నది. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం.. రైతుల దగ్గర మిల్లర్లు తక్కువ ధరకు పత్తి కొని, సీసీఐకి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు గడిస్తున్నాయని సాకులు చెప్తున్నది. సగటున ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని, అందుకే ఆ పరిమితి పెట్టామని అంటున్నది. నిజానికి ఒక ఎకరాకు సగటున 8-12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కరువు ప్రభావిత లేదా అధిక వరద ప్రభావిత ప్రాంతాల్లో 6-8 క్వింటాళ్ల సగటు దిగుబడి వస్తుందనేది రైతులు, వ్యవసాయ నిపుణుల మాట. నిజానికి సీసీఐ చెప్పిందే నిజమనుకుంటే, నిన్నమొన్నటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేస్తామని ఎట్లా చెప్పింది? జిన్నింగ్ మిల్లులను కట్టడి చేయడానికి కాదు, రైతులను ముంచడానికే ఈ నిబంధనలు తెచ్చినట్టు తెలుస్తూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లుల వద్ద అవినీతి, అక్రమాలు జరగకుండా పర్యవేక్షించడం సీసీఐకి పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వం తలుచుకుంటే రైతులు తమ ఉత్పత్తులను అమ్మిన ప్రతీచోట మద్దతు ధర పొందేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. జిన్నింగ్ మిల్లులు, దళారుల వల్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనుకుంటే నేరుగా అవి కొనకుండా అడ్డుకోవాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఐకేపీ) ఏర్పాటు చేసినట్టు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా రైతులకు లాభం జరుగుతుంది. అవినీతి కూడా కట్టడవుతుంది. ఇవన్నీ చేయడం చేతకాక, రైతులకు మంచి చేయడం ఇష్టం లేక సీసీఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇంకొక కొత్త సమస్యను రైతుల మెడకు కట్టింది సీసీఐ. అది 'కపాస్ కిసాన్' యాప్. ఈ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారే పత్తి అమ్ముకోగలరు. అది కూడా రైతులు ఏ రోజు అమ్ముకోవాలని ముందుగా చెప్తే, ఆ రోజే పత్తి కొంటారు. కానీ రైతు లు తమ వీలును బట్టి తీసుకుపోతే కొనరనే కొర్రీ రైతులకు ఏ విధంగా లాభదాయకమో సీసీఐ సమాధానం చెప్పాలి? అకాల వర్షాలతో నిండా రైతులను ముంచే వాతావరణం కలిగిన ఈ దేశంలో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేయడమంటే సాహసమే కాదు, ప్రాణాలను పణంగా పెట్టడం కూడా. అటువంటిది రైతులు తాము అనుకున్న రోజు పత్తిని అమ్ముకునే అవకాశం కూడా లేకపోవ డం శోచనీయం. ఆ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రోజునే పత్తి కొంటామని సీసీఐ అంటున్నది. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకున్న రోజున హఠాత్తుగా వర్షం పడితే ఎటుపోవాలి? నూటికి 90 శాతం నిరక్షరాస్యులైన రైతులు యాప్ ద్వారానే తమ ఉత్పత్తులను అమ్మాలంటే ఎట్లా సాధ్యమవుతుంది?

అయితే, ఇందులో అత్యంత అన్యాయానికి గురవుతున్నది కౌలు రైతులే. వ్యవసాయదారుల్లో నూటికి 50 శాతం ఉన్న వీరిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కౌలు రైతులు వారి పంటలను ఎట్లా అమ్ముకోవాలి? భూ యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వీరికి మద్దతు ధర కూడా అందట్లేదు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కల్తీ పురుగుమందుల వల్ల దిగుబడి రాక అప్పుల్లో కూరుకుపోతున్నా సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు. మేలైన పత్తి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఎలాంటి విధానాలు అవలంబిస్తే అధిక దిగుబడి వస్తుందన్న శిక్షణ ఇవ్వడం లేదు. కానీ, తాము చెప్పిన ప్రమాణాలతో లేకుంటే పత్తి కొనుగోలు చెయ్యబోమని, మద్దతు ధరలు ఇవ్వబోమని నిబంధనలు మాత్రం తీసుకొస్తున్నది. దేశంలోని వాతావరణ పరిస్థితులు పాలకులకు పట్టవు. వాతావరణం వల్ల దెబ్బతిన్న పంటలు, రైతుల కష్టాలు వారికి కనపడవు. కానీ, మేలైన పతి కే మద్దతు ధర ఇస్తామంటారు. అసలు సీసీఐ ఉన్న ది రైతుల కోసమా లేకా దళారీల కోసమా, కార్పొరే ట్ శక్తుల కోసమా? సమాధానం చెప్పాలి. ఇటీవల తెలంగాణలో అకాల వర్షాల కారణంగా వేల ఎకరాల్లో పత్తి ఆగమైంది. ఇలాంటి పరిస్థితుల్లో 8 శాతం తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామంటే ఎలా? ఇప్పుడు ఆ పత్తి రైతులంతా విధిలేక అగ్గువసగ్గువకు దళారీలకు అమ్ముకోక తప్పని పరిస్థితి కల్పించింది ఈ సీసీఐ కాదా? సీసీఐని ముందుపెట్టి పత్తి రైతులతో ప్రభుత్వాలు ఆడుతున్న నాటకమే ఇదంతా. పెద్ద పెద్ద కాటన్ పరిశ్రమలకు లాభాలు చేకూర్చేందుకు చేస్తున్న ఉపాయాలే ఇవి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిజానికి పత్తి పరిశ్రమను బలోపేతం చేయడానికే ఉద్దేశించినదైతే, అది ముందుగా బలోపేతం చేయాల్సింది పత్తి రైతులను. అందుకు నిత్యం నూతనంగా వస్తున్న మార్పులను రైతులకు వివరించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలు ఏవో ప్రచారం చేయాలి. ప్రకృతి ప్రకోపించినప్పుడు తేమ తదితర విషయాలను పక్కనపెట్టి కొనుగోళ్లు చేయాలి. తద్వారా రైతు నష్టాలపాలు కాకుండా చూడాలి. రైతుకి స్థిరంగా మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే పత్తి పరిశ్రమను బలోపేతం చేసినట్టు అవుతుంది.

ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమీ ఎరుగనట్టు గమ్మునుండటం విషాదకరం. కార్పొరేట్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, కట్టలేని స్థితిలో ఉన్నాయని ఎంతో ఉదారంగా రూ.వేల కోట్ల రుణాలను రైటాఫ్ చేసే ప్రభుత్వం రైతుల కష్టాల గురించి ఇసుమంతైనా పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణికి నిలువుటద్దం. దీన్నిబట్టి పాలకులు పనిచేస్తున్నది ఎవరికోసమో తేటతెల్లమవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని పత్తి రైతుల మెడలపై పెట్టిన నూతన రూల్స్ కత్తిని తొలగించాలి. ఇందుకు సమాజం మొత్తం ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ అనుయాయుల కోసం ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు తమ ఇష్టానుసారం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి. సామాన్యుల నెత్తి మీద మోయలేని భారం పడుతూనే ఉంటుంది. పేదలు పరోక్షంగా ధరాఘాతానికి బలవుతూనే ఉంటారు. (వ్యాసకర్త: ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మానవ హక్కుల వేదిక)

# ఉద్యమ వేదిక.. చైతన్య దీపిక

1893 నుంచి 1945 మధ్య అర్థ శతాబ్దానికి పైగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజ్ తెలంగాణ ప్రజల చైతన్య వేదికగా నిలిచింది. 1862లో ఏర్పాటైన ఈ హైస్కూల్/ కాలేజ్ ప్రాంగణంలోనే జాతీయ స్థాయి సంస్కరణవాదులు, ఉద్యమకారులు,




ఉద్యమ సంస్థల నాయకులు తమ కార్యకలాపాలను ప్రారంభించి, కొనసాగించారు. 1893 ఫిబ్రవరి 13న మహబూబ్ కాలేజీలో స్వామి వివేకానంద జరిపిన మహాసభ, చేసిన ప్రసంగం (మై మిషన్ టు ది వెస్ట్) ఇటు తెలంగాణలోనూ, అటు ఆయన జీవితంలోనూ చేసిన మొదటి చైతన్యపూరిత ప్రసంగం. అంతకుముందు చెన్నపట్నం (చెన్నై) నుంచి రైలులో వస్తూ దారి పొడువునా తెలుగు ప్రజలకు ఆయన దర్శనమిస్తూ వచ్చారు. 1893 ఫిబ్రవరి 9న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జంట నగరవాసులకు కనువిందు చేశారు. రైల్వేస్టేషన్లలో ఆయనకు సుమారు 500 మంది స్వాగతం పలకడం అప్పట్లో అపూర్వ సంఘటన. అలనాటి పురప్రసిద్ధులు రాజా శ్రీనివాసరావు బహదూర్, మహారాజు రంగనాథ బహదూర్, పండిత రతన్‌లాల్, నవాబ్ ఇమామ్‌సింగ్ బహదూర్ మొదలగువారు రైల్వే ప్లాట్‌ఫారం మీద స్వామికి ప్రణమిల్లారు. వివేకానందుడు బసచేసిన అతిథిగృహానికి జనప్రవాహం వెల్లువెత్తింది. ఫిబ్రవరి 17 వరకు సికింద్రాబాద్‌లో స్వామి ఉన్నారు. గోలకొండకు విచ్చేసి వివిధ ప్రాంతాలను ఆయన తిలకించారు. అప్పటి నిజాం మహబూబ్ అలీఖాన్ ప్రాసాదంలో రెండు గంటలు ప్రసంగించారు. హిందుత్వం భారత జాతీయ మౌలికత్వమని, సనాతన సత్యమని వివరించారు. ఆ తర్వాతనే అమెరికా (చికాగో)లో సర్వమత సమ్మేళనంలో వివేకానంద పాల్గొనడం, ఆయన ఉపన్యాసం విని పూర్తిగా వివశులైన అన్ని దేశాల నాయకులు తబ్బిబ్బులైపోయి దీర్ఘ కరతాళ ధ్వనులతో స్వామిజీకి జేజేలు పలికారట. భారత కోకిల, హైదరాబాద్ ముద్దుల కోడలు సరోజినీ నాయుడు విచ్చేసిన సందర్భంలో మహబూబ్ కాలేజీలో ఆమె ఉపన్యాస సభ జరిగింది. 1938లో అంతర్యుద్ధంలో గాయపడినవారికి సేవలందించడానికి బొంబాయి నుంచి చైనాకు వెళ్లిన డాక్టర్ కోట్నీస్ దురదృష్టవశాత్తు వాతావరణ ప్రతికూలతల కారణంగా ప్రాణాలు విడిచారు. 1942లో మహబూబ్ కాలేజీలోనే ఆయన సంస్మరణ సభ జరిగింది. చైనా ఉద్యమ నాయకుడు చాంగ్ కై షేక్ ప్రతినిధిగా మరో ముఖ్య నాయకుడొకరు ఇక్కడికి వచ్చి నివాళులర్పించారు. అంతేకాదు, భారత వైద్య బృందం అందించిన సేవలను కొనియాడారు. 1942 ఆగస్టులో 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. మహాత్ముడి పిలుపుతో ఆగస్టు 9న జంట నగరాల్లో సత్యాగ్రహాలు మొదలయ్యాయి. మొట్టమొదటి బృందంలో వట్టికోట ఆళ్వారుస్వామి, గోపిశెట్టి రాజేశ్వరరావు, నాగం బాబురావు, జంగయ్య, శ్రీకృష్ణ దూబే, కంకర్ల పెంటయ్య, బొలుసాని శ్రీధర్, సినిమా రాజయ్య, ముత్యాల వేంకటేశం సహా 142 మంది యువకులు ఇందులో పాల్గొని చిరునవ్వుతో జైలుకు వెళ్లారు. ఈ ఉద్యమంలో మహబూబ్ కాలేజీ విద్యార్థులు విజృంభించిన తీరును అందరూ ప్రశంసించారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు పోలీసులను కాలేజీ ఆవరణలోకి అనుమతించలేదు. దాంతో విద్యార్థులు బయటికి రాగానే పోలీసులు కసితో చితకబాదారు. అవి రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు కావడంతో యుద్ధ విమానాల దాడి నుంచి రక్షణ కోసం రోడ్లపై గోతులను తవ్వారు. వాటిలో పడేసి విద్యార్థులను పోలీసులు హింసించారు. అయినా వెరవని విద్యార్థులు పోలీసులను గుంతల్లోకి నెట్టి వారిని పరాభవించారు. కొన్ని వారాలపాటు ఈ ఉద్యమం మహోధృతంగా నడిచింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల నుంచి నాలుగు అణాల చొప్పున అపరాధ రుసుము వసూలు చేశారు. రుసుము చెల్లించని విద్యార్థులు బహిష్కరణకు గురయ్యారు. వారి తల్లిదండ్రులకు హెచ్చరికలు పంపించారు. ఈ విధంగా చాలామంది చదువుల్లో వెనకబడిపోయారు. ఎస్.ఆర్.వేంకటేశం, బాబురావు, ఎం.రామయ్య, వి.విశ్వనాథశాస్త్రి, జి.రాజేశ్వరరావు, పి.భాస్కరమూర్తి, సోమ వేంకటేశం, ఎస్.బాలరాం మున్నగువారు ఉద్యమం నడిపినవారిలో ప్రముఖులు. ఈ ఉద్యమాల పర్యవసానంగా 1943లో సికింద్రాబాద్ విద్యార్థి సం ఘం ఏర్పడింది. 1943లో మహబూబ్ కాలేజీలో కోలాహలంగా జరిగిన ఆంధ్ర సారస్వత మహాసభలలో 'నాజర్' చెప్పిన బుర్రకథలు జనాలను ఉర్రూతలూగించాయి. కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావు బృందం కూడా కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్రను బుర్రకథగా చెప్పింది. హిందూ కాలేజీ అధ్యాపకులు, ప్రముఖ గ్రాంథిక భాషావాది జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి ప్రధానోపన్యాసం చేశారు. ఈ సాహిత్య మహాసభలలో ఆటవెలది దత్తాత్రేయశర్మ పంతులు ప్రోత్సాహంతో పాల్గొన్న విద్యార్థులు క్రమంగా బస్తీల్లో యువజన సంఘాలు నెలకొల్పి, అనేక సామాజిక సేవా కార్యకలాపాలు చేపట్టారు. పర్యవసానంగా జంట నగరాల్లో పలు యువజన సంఘాలు, వ్యాయామశాలలు, గ్రంథాలయాలు, భజన మండళ్లు వెలిశాయి. నాటి హైదరాబాద్ రాష్ట్ర విముక్తి ఉద్యమంలో పాలుపంచుకున్నాయి. ఆఫ్రికా ఖండంలో స్వాతంత్ర్య పోరాటం చేస్తున్న కెన్యా నాయకులు 1945లో మహబూబ్ కాలేజీలో జరిగిన సంఘీభావ సభలో పాల్గొన్నారు. ఆఫ్రికాను పాలిస్తున్న యూరోపియన్ ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా హింసిస్తున్నాయో, లైంగికదాడులకు పాల్పడుతున్నాయో, అవమానాలకు గురిచేస్తున్నయో, ఆ దౌర్జన్యాల పట్ల అక్కడి ప్రజలు తిరగబడి ఏ విధంగా పోరాటం చేశారో ఆయన వివరించారు. అంతేకాదు, తాము కూడా మహాత్మాగాంధీని ఆదర్శంగా భావించి ఆయన సిద్ధాంతాల ప్రకారమే స్వాతంత్ర్య సమరం సాగిస్తున్నట్లు చెప్పారు. ఇలా మహబూబ్ కాలేజీ ఎన్నో సంస్కరణలు, చైతన్యాలు, సాహిత్య కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ స్పృహలు, ఉద్యమ కార్యక్రమాల ఆరంభ వికాసాలకు వేదికైందని 'అలనాటి సికింద్రాబాద్ నగర జీవనం ఉద్యమాల చరిత్ర' వేదాంతం విశ్వనాథశాస్త్రి తెలిపారు.

# ప్రభుత్వంలో మానవీయత ఏది?



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా ఆసరా పింఛన్‌దారుల అయోమయం ఇంకా తీరడం లేదు. మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు పెంచి ఇస్తామన్న పింఛన్లకు ఇంతవరకు అతీగతీ లేదు. కనీసం గత ప్రభుత్వం అందించిన పింఛన్లనైనా సకాలంలో ఇవ్వకపోవడంతో పింఛన్‌దారులు అయోమయంలో కూరుకుపోతున్నారు. ఇదిలా ఉంటే, గత రెండేండ్లలో దివ్యాంగులకు సంబంధించి ప్రతి జిల్లాలో ఏడాదికి రెండు సదరణ్ క్యాంపులను నిర్వహించింది. దివ్యాంగ ధృవీకరణ పత్రాలను వేల సంఖ్యలో జారీచేసింది. కానీ, అన్ని అర్హతలు సాధించి నూతనంగా ధృవీకరణ పత్రాలు పొందిన దివ్యాంగులు ఇప్పటివరకు తొలి పింఛన్ అందుకోలేదు. దీంతో దివ్యాంగులు సైతం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోతున్నారు. సాధారణ ఎన్నికలు మళ్లీ వస్తే తప్ప తమ పింఛన్ దస్త్రాలు ముందుకు కదలవా అని దివ్యాంగులు ప్రశ్నిస్తున్నారు. నిత్యావసర వస్తువులు, మందుల ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో అన్నిరకాల పింఛన్ల పెంపుదల అనివార్యమవుతున్నది. కానీ, ప్రభుత్వం ఈ విషయాన్ని కనీసం పట్టించుకోవడం లేదు. వీరి పరిస్థితి ఇలా ఉంటే, సర్వీస్ పెన్షన్‌దారుల విషయంలోనూ ప్రభుత్వం మందకొడిగానే వ్యవహరిస్తున్నది. 2024, ఏప్రిల్ నుంచి ఇవ్వాల్సిన వీరి బకాయిలను ప్రభుత్వం తన వద్దనే ఉంచుకున్నది. సర్వీస్, ఫ్యామిలీ పెన్షనర్ల బకాయిలు ఉదారంగా ఇచ్చేవి కాదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలి. సర్వీసు పెన్షనర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన సొమ్ము వారు ఉద్యోగ కాలంలో పొదుపు, మదుపు చేసుకున్న సొమ్ము అని తెలుసుకోవాలి. ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్ల వరకు పేరుకుపోయి ఉన్నాయి. అంటే, ఉద్యోగులు మదుపు చేసుకున్న సొమ్మును ప్రభుత్వం వాడేసుకొని ఉద్యోగుల భవితవ్యం, భద్రతను గాలికి వదిలేస్తున్నదనే విషయం స్పష్టమవుతున్నది. వృద్ధాప్య పింఛన్లు, సర్వీస్ పెన్షన్లు పొందుతున్నవారంతా 60 ఏండ్లు దాటినవారే. వీరిని అనారోగ్య సమస్యలు కూడా అలుముకుంటున్నాయి. వృద్ధాప్యంలో ఉన్న, నిస్సహాయ స్థితిలో ఉన్న వీరి సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకొని మానవీయ దృక్పథంతో స్పందించాలి. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.

# మిరప మొక్కకు టమాటాలు.. వంకాయలు..
## ఎన్టీఆర్ జిల్లాలో వింత



మిరప మొక్కకు మిరప కాయలు మాత్రమే కాకుండా.. టమాటాలు, వంకాయలు కూడా కాస్తే ఎలా ఉంటుంది. మన పొరుగు రాష్ట్రమైన ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలో ఈ అద్భుతం జరిగింది. మిరప చెట్టుకు టమాటాలు, వంకాయలు కూడా కాస్తున్నాయి. ఇప్పుడు ఈ వింత మొక్క ఆంధ్రాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం తక్కెళ్లపాడుకు చెందిన రైతులు ముత్యాల రజిత రమేశ్ తన పొలంలో మిరప పంట సాగు చేస్తున్నాడు. అయితే రమేశ్ పొలంలోని ఓ మిరప మొక్కకు టమాటలు, వంకాయలు కూడా కాయడం చూసి ఆశ్చర్యపోయాడు. ఇది చూసిన పక్క పొలాల రైతులు కూడా అవాక్కయ్యారు. దీని గురించి మాట్లాడుకుంటూ ఉండటంతో ఆ నోటా ఈ నోటా ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల వారికి తెలిసింది. దీంతో అందరూ ఈ అరుదైన మొక్కలను చూసేందుకు జనాలు రమేశ్ పొలానికి తరలివస్తున్నారు. కొంతమంది అయితే ఈ మొక్క వీడియోను తీసి సోషల్‌మీడియాలో కూడా పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వింత మొక్కపై జగ్గయ్యపేట డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ స్పందించారు. ఒక్కే మొక్కకు మూడు రకాల కాయలు కాయడం వెనుక జన్యుపరమైన మార్పులే కారణం అయ్యి ఉంటుందని తెలిపారు. మిరప, టమాట, వంకాయ ఈ మూడు కూడా సొలనేసి అనే వృక్ష కుటుంబానికి చెందినవని.. అందువల్ల కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇలాంటి మార్పులు సంభవించే అవకాశం ఉంటుందని వివరించారు.

# భయపెడుతున్న బర్నౌట్!



కార్పొరేట్ ప్రపంచాన్ని బర్నౌట్ భయపెడుతున్నది. కార్యాలయాలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో ఇదీ ఒకటిగా మారింది. దాదాపు అన్ని రంగాల్లోని ఉద్యోగుల్లో.. ఒత్తిడి పెరిగిపోయి, ఓపిక నశించి ఆసహనంలో కూరుకుపోయి ఆవేశానికి గురవుతున్నారు. ముఖ్యంగా.. జెన్-జీ, మిలీనియల్స్‌లో బర్నౌట్ ఎక్కువగా కనిపిస్తున్నది. ఫలితంగా, ఉత్పాదకతపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నది. మొన్నటి దాకా చిన్న సమస్యగా ఉన్న బర్నౌట్.. 2025లో రికార్డు స్థాయికి చేరుకుంది. ది ఇంటర్వ్యూ గైస్ ఇటీవల ఓ పరిశోధన మేరకు.. 2025లో ప్రపంచవ్యాప్తంగా 82 శాతం మంది ఉద్యోగులు బర్నౌట్ ప్రమాదంలో ఉన్నారని తేల్చింది. దీనివల్ల ఉద్యోగుల కష్టాలతో కార్పొరేట్ సంస్థలూ నష్టాల్లోకి జారిపోతున్నాయి. ఇక బర్నౌట్‌కు కారణాలు చూస్తే.. 52 శాతం మంది ఉద్యోగుల్లో పనిభారమే ప్రధాన సమస్యగా చెప్పుకొచ్చారు. 41 శాతం మంది తమకు సరైన మద్దతు లేకపోవడమని వాపోయారు. ఇక వయసును ప్రామాణికంగా చూసుకుంటే.. సగటు ఉద్యోగి 42 ఏళ్ల వయసులో తీవ్రమైన బర్నౌట్‌కు గురవుతున్నాడు. వీరితో పోలిస్తే.. యువతరం కెరీర్‌లో చాలా ముందుగానే దీర్ఘకాలిక అలసటను ఎదుర్కొంటున్నారని అధ్యయనం బయటపెట్టింది. జెన్-జీ, మిలీనియల్ ఉద్యోగులు కేవలం 25 ఏళ్ల వయసులోనే బర్నౌట్‌ను అనుభవిస్తున్నారని తేల్చింది. ఆర్థిక ఒత్తిడి, విద్యార్థుల అప్పులు, అస్థిర ఉద్యోగ మార్కెట్లు.. ఈ పరిస్థితికి కారణమని తెలిసింది. బర్నౌట్‌లో లింగ అసమానతలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఎందుకంటే.. పురుషుల కంటే మహిళలే బర్నౌట్ అవుతున్నారు. పనిలో, ఇంట్లో గుర్తింపు లేకపోవడం, తక్కువ ప్రతిఫలం దక్కడం.. వీరి బర్నౌట్‌కు మూల కారణం. పెరుగుతున్న జీవన వ్యయం, అస్థిర కెరీర్ మార్గాలు కూడా బర్నౌట్‌కు దోహదం చేస్తున్నాయి. సోషల్ మీడియా.. అగ్నికి మరింత ఆజ్యం పోస్తున్నది. అది రోజువారీ ఒత్తిడి నుండి కోలుకోవడాన్ని మరింత కష్టతరం చేస్తున్నది. ఏటా 1,20,000 మరణాలకు పని ఒత్తిడి దారితీస్తున్నదని అధ్యయనకారులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో బర్నౌట్‌ను వ్యక్తిగత బలహీనతగా పరిగణించొద్దనీ, దాన్ని ప్రజారోగ్య సంక్షోభంగా పరిగణించాలని సూచిస్తున్నారు. దీనిని నివారించడానికి కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలనీ, మూల కారణాలను పరిష్కరించాలని చెబుతున్నారు. సౌకర్యవంతమైన పని ఏర్పాట్లు, న్యాయమైన పనిభారాలు, గుర్తింపు, స్పష్టమైన కమ్యూనికేషన్ లాంటివి బర్నౌట్ రేట్లను గణనీయంగా తగ్గించగలవని అంటున్నారు.

# సీఎం పదవికి తగిన భాషేనా?



'సీఎం' అంటే ఎవరైనా చీఫ్ మినిస్టర్ అనే చెప్తారు. కొన్ని సినిమాల్లో 'కామన్ మ్యాన్' అనే నిర్వచనాన్ని కూడా ఇచ్చారు. అయితే, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి 'సీఎం' అనే పదానికి కొత్త అర్థాన్ని సృష్టించారు, అదే 'చిల్లర మనిషి'. అవును, ఇప్పుడు తెలంగాణలో ఏ మారుమూలకు వెళ్లి అడిగినా ఆయనను అదే అంటున్నారు. ఆ మాటకొస్తే దేశం మొత్తం మీద రాజకీయ నాయకులు మొదలు సామాజిక విశ్లేషకులు సైతం అదే మాట అంటున్నారు. దీనికి కారణం ఆయన నోటి దురుసు మాత్రమే. ఈ ఘనమైన పేరును తనకు తాను తెచ్చుకోవడమే కాకుండా, దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్టను మసకబారేలా చేశారు. దీనికి ఎన్నో ఉదాహరణలున్నాయి. సాధారణ సమావేశం, పబ్లిక్ మీటింగ్, ప్రెస్‌మీట్, చివరికి అసెంబ్లీలో సైతం ముఖ్యమంత్రి రేవంత్ మాటలు వివాదాస్పదం అవుతున్నాయి. చిల్లర మాటలు మాట్లాడుతూ, అడ్డగోలు బూతులు వాడుతూ సాక్షాత్తు సీఎం అనే సంగతిని మరిచి ఇష్టారీతిలో ఎవర్ని పడితే వాళ్లను, ఎంతంటే అంత మాట అంటూ పైశాచికానందాన్ని పొందుతున్నారు. అయితే, ఈ క్రమంలో వ్యక్తిగా.. తను మరింత దిగజారడమే కాదు, 125 ఏండ్ల చరిత్ర కలిగి జాతీయపార్టీ నుంచి ఓ పెద్ద ప్రాంతీయ పార్టీగా దిగజారుతున్న కాంగ్రెస్‌ను ఇంకా ఇంకా దిగజారుస్తున్నారు. 'పేగులు మెడలేసుకుంటా', 'లాగులో తొండలొదులుతా', 'లాగులూడదీసి కొడతా', 'బట్టలూడదీసి కొడతా', 'బద్మాష్ గాళ్లు', 'పందికొక్కులు' ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇంకా రాయలేని భాషలో తిట్టిన బూతులు ఎన్నో ఉన్నాయి. ఇలా రాసుకుంటూ పోతే ఈ వ్యాసం మొత్తం ఆయన బూతులతోనే నిండిపోతుంది. ఒక సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి కనీసం ఆలోచించకుండా వాడిన భాష ఇది. ఏ పదవీ లేని వ్యక్తికి, సమాజంలో బాధ్యతాయుతంగా ఉన్న వ్యక్తికీ తేడా తెలియనట్టుగా ఆయన వ్యవహరిస్తున్నారు. అధికారం కోసం, తన సొంత కార్యకర్తలను, అమాయకులను ఉచ్చులోకి లాగడానికి వాడిన భాషనే, సీఎం అయ్యాక కూడా వాడుతున్నారు. అలా వాడిన ఏకైక సీఎం కేవలం రేవంతే అయ్యుంటారు. స్వయాన విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్ తన భాషను రాష్ట్రంలోని విద్యార్థులందరూ వింటారనే కనీస సోయి లేకుండా నడుచుకుంటున్నారు. రాష్ట్రం పరువు దేశవ్యాప్తంగా పోతుందనే బాధ ఏ మాత్రం తనకు లేకుండా రోజురోజుకు దిగజారి మాట్లాడుతుండటం రాష్ట్ర ప్రజలను విస్మయపరుస్తున్నది. అయితే, తన పరువు పోతున్నా రేవంత్ బూతు మాటలు ఎందుకు మాట్లాడుతున్నారంటే అతనిలోని నిస్పృహను ప్రస్ట్రేషన్‌ను సూచిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలుచేస్తామని మొత్తంగా 420 హామీలు ఇచ్చి, బీఆర్ఎస్ నాయకులపై బూతు భాష వాడి, ప్రజలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారనే నిజం రేవంత్‌కు తెలుసు. ఇప్పుడు ఆరు గ్యారెంటీల హామీలను ఎందుకు నెరవేర్చలేదనే చర్చ సమాజంలో జరగకుండా చేయాలంటే తన నోటి దురుసుతోనే సాధ్యమని రేవంత్ నమ్ముతున్నాడు. దానికి తోడు తన మంత్రివర్గ సహచరులే సీఎంగా గుర్తించకుండా చిన్నచూపు చూస్తుండటం, ఏకంగా పత్రికా ముఖంగా, లేఖల ద్వారా ఆయనను తూలనాడుతుంటే ఆ ప్రస్ట్రేషన్ తీర్చుకోవడానికి ఈ బూతు భాషను వాడుతున్నాడని చిన్నపిల్లాడికి సైతం అర్థమవుతున్నది. అయితే, ఇలా ఎన్నాళ్లు నెట్టుకురాగలుతాడనేది కనీస విశ్లేషణ చేసుకుంటున్నట్టుగా కనబడటం లేదు. ఇప్పటికే అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయ్యాయి. 40 శాతం తన పాలనా కాలం పూర్తయినా.. చెప్పుకొనే రేంజ్‌లో, ఇదీ తన ట్రేడ్‌మార్క్ అని ప్రజలకు పనికొచ్చే పని ఒక్కటీ చేయలేదు. పై పెచ్చు హైడ్రా, భూభారతి వంటి తలతిక్క పథకాలతో ప్రజలను ప్రభుత్వమే పీల్చుకుతింటుందని ప్రజలు బహిరంగంగానే రేవంత్‌ను బండ బూతులు తిడుతున్నారు. ఇది కూడా రేవంత్ తీసుకొచ్చిన ఘనమైన మార్పే అని యావత్ దేశంలో చర్చించుకుంటున్నారు. ఇదిలా కొనసాగుతున్న తరుణంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు తెరమీదికి వచ్చాయి. ఆ ప్రాంత నివాసిగా, ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీ వ్యక్తిగా అక్కడి ప్రజలతో నిరంతరం మమేకమయ్యే నాకు జూబ్లీహిల్స్ ప్రజలు బహిరంగంగా కైంప్లైంట్స్ చేస్తున్నదిప్రధానంగా ఈ బూతులపైనే. 'ఆయనేం మనిషండి, సీఎం స్థాయిలో ఉండి ఇంత చిల్లరగా మాట్లాడుతున్నారు' అని వాళ్లు ఆక్షేపిస్తున్నారు. సినిమా వాళ్లు కూడా సెన్సార్ ముందు వాడలేని బూతులను ఈయన ఏకంగా ప్రచారంలో వాడుతున్నాడని మండిపడుతున్నారు. తమ మనసులను చూరగొనాలంటే, పనితనంతో చేయాలి, అభివృద్ధిని అందిస్తూ, సంక్షేమాన్ని కొనసాగిస్తూ చేయాలి కానీ అవేవీ లేకుండా కేవలం చిల్లర మాటలతో రెచ్చగొట్టి ఓట్లేయించుకోవడం ఉప ఎన్నికలో ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు అక్కడి అభ్యర్థి మాటలతో ఆగడం లేదు, తన సహజశైలిలో చేతలతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. ఒకవేళ ఈ చిల్లర మాటలకు, ఆ చేతలకు ఓట్లేసి గెలిపిస్తే రేపు యావత్ రాష్ట్రం, దేశం మమ్మలను చూసే చూపులను తట్టుకోలేమని చెప్తున్నారు. ఇది జూబ్లీహిల్స్‌లో స్పష్టంగా కనిపిస్తున్న తీరు. అందుకే నాయకుడనేవాడు ఆదర్శంగా ఉంటేనే ప్రజలు అనుసరిస్తారు, మెచ్చుకుంటారు. దాన్ని వదిలేసి కేవలం బూతులనే నమ్ముకుంటే వాళ్లు కూడా అదే చేసి చూపిస్తారు, కర్రు కాల్చి వాత పెట్టి రేపు రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడిస్తారు. ఇదే నవంబర్ 14న మనకు అవగతమయ్యే సత్యం. కనీసం ఇకనుంచైనా హుందాగా, తన స్థాయికి తగ్గట్టుగా మాట్లాడే మంచి గుణాన్ని మా సీఎంకు ప్రసాదించమని దేవుడిని వేడుకోవడం తప్ప మానవ మాత్రులం మనమేం చేయగలం చెప్పండి.

# రోజూ తీవ్రమైన అలసటతో ఇబ్బందులు పడుతున్నారా..?
## అయితే ఈ ఆహారాలను తినండి..!



ప్రస్తుతం చాలా మంది ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా తరచూ అలసటకు గురవుతున్నారు. అలసట అనేది ప్రస్తుతం చాలా మందికి కామన్ సమస్యగా మారింది. రాత్రంతా సరిగ్గా నిద్రపోయినా, ఆహారం సమయానికి తీసుకున్నా కూడా పలు ఇతర కారణాల వల్ల కూడా చాలా మంది అలసటకు గురవుతున్నారు. నిద్రలేమి, పోషకాహార లోపం, వ్యాయామం లేదా శారీరక శ్రమ మరీ అతిగా చేయడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, తీవ్ర భావోద్వేగాలకు తరచూ గురి కావడం, నీటిని సరిగ్గా తాగకపోవడం వంటివి అలసట వచ్చేందుకు కారణం అవుతున్నాయి. అలాగే టీ, కాఫీలన అతిగా తాగేవారికి, మద్యం అధికంగా సేవించే వారికి కూడా అలసట వస్తుంటుంది. అలసట ఉన్నవారు శరరీంలో శక్తి లేనట్లు ఫీలవుతారు. ఉదయం నిద్రలేవగానే తీవ్రమైన అలసటగా అనిపిస్తుంది. చిన్న పనిచేసినా తీవ్రంగా నీరసం వస్తుంది. అయితే అలసట అనేది పెద్ద సమస్య కాదు. ఆయా విషయాల్లో మార్పులు చేసుకోవడంతోపాటు తినే ఆహారం విషయంలోనూ జాగ్రత్తలను పాటిస్తే అలసటను సులభంగా తగ్గించుకోవచ్చు.

### సంక్లిష్టమైన పిండి పదార్థాలు..

అలసట సమస్య ఉన్నవారు వేళకు నిద్రించే ప్రయత్నం చేయాలి. వేళకు భోజనం చేయాలి. జంక్ ఫుడ్ తీసుకోకూడదు. పోషకాలు ఉన్న ఆహారాలనే తినాలి. వ్యాయామం శరీరానికి ఎంత అవసరమో అంతే చేయాలి. శారీరక శ్రమ చేసేవారు నిరంతరాయంగా చేయకూడదు. మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి. టీ, కాఫీలను అతిగా సేవించకూడదు. మద్యం తాగడం మానేయాలి. పొగ తాగకూడదు. ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను యోగా, ధ్యానం దోహదం చేస్తాయి. ఈ విధంగా పలు సూచనలు పాటిస్తే అలసట చాలా వరకు దూరం అవుతుంది. ఇక ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరిగి అలసట తగ్గుతుంది. అలసట ఉన్నవారు ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తింటే ఫలితం ఉంటుంది. వీటిల్లో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల శరీరానికి నిరంతరం శక్తి లభిస్తూనే ఉంటుంది. దీంతో యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. అలసట తగ్గిపోతుంది.

### ఐరన్ ఉండే ఆహారాలు..

అలసట ఉన్నవారు చిలగడదుంపలు, ఆలుగడ్డలు, పప్పు దినుసులు, బీన్స్ వంటి ఆహారాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. చికెన్, మటన్‌ను కూడా తినవచ్చు. కోడిగుడ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తినాలి. కొవ్వు తీసిన పాలు, పెరుగు తీసుకోవాల్సి ఉంటుంది. నెయ్యి, పనీర్ కూడా మేలు చేస్తాయి. సోయా పాలను కూడా తాగవచ్చు. సోయా టోఫు, పీనట్ బటర్‌ను తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఇక ఐరన్ లోపం వల్ల కూడా అలసట తరచూ వస్తుంది. కనుక శరీరానికి ఐరన్ లభించేలా చూసుకోవాలి. ఐరన్ ఉండే ఆహారాలను రోజూ తినాల్సి ఉంటుంది. ఐరన్ మనకు పాలకూర, మటన్, రొయ్యలు, చేపలు, పప్పు దినుసులు, గుమ్మడి విత్తనాలు, తృణ ధాన్యాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల ఐరన్ లభించి అలసట, నీరసం తగ్గిపోతాయి. యాక్టివ్‌గా మారుతారు.

### విటమిన్ బి12, విటమిన్ సి ఆహారాలు..

విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. క్యాప్సికం, సిట్రస్ ఫలాలు, స్ట్రా బెర్రీలను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది మన శరీరాన్ని యాక్టివ్‌గా మార్చి ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. అలసటను తగ్గిస్తుంది. శరీరంలో విటమిన్ బి12 లోపం ఉన్నా కూడా నీరసంగా, అలసటగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లభించేలా చూసుకోవాలి. ఈ విటమిన్ ఎక్కువగా మటన్, చేపలు, కోడిగుడ్లు, పాల ఉత్పత్తులు, పుట్ట గొడుగుల్లో లభిస్తుంది. కనుక వీటిని తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే అవకాడోలు, బాదంపప్పు, వాల్ నట్స్, చియా విత్తనాలు, అవిసె గింజలను తింటుండాలి. ఇవన్నీ అలసటను తగ్గించి శరీరానికి శక్తిని అందిస్తాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం తగ్గుతుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే అలసటను సులభంగా దూరం చేసుకోవచ్చు.

# కోడిగుడ్లను తినని వారు ఈ ఆహారాలను తినాలి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..



కోడిగుడ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అత్యుత్తమ ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందుకనే కోడిగుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా చెబుతారు. అయితే కోడిగుడ్లను కొందరు తినలేరు. శాకాహారం తినేవారితోపాటు అలర్జీలు ఉండేవారు కోడిగుడ్లను తినరు. దీని వల్ల అనేక పోషకాలను కోల్పోయిన భావన కలుగుతుంది. అయితే కోడిగుడ్లను తినకపోయినా ఫర్వాలేదు, ఎందుకంటే అచ్చం గుడ్లలో ఉండే లాంటి పోషకాలు ఇతర శాకాహారాల్లోనూ ఉంటాయి. వాటిని తినడం వల్ల కూడా కోడిగుడ్లను తిన్న లాంటి పోషకాలను పొందవచ్చు. ఆయా ఆహారాలను కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. అందువల్ల వాటిని తింటే కోడిగుడ్ల మాదిరిగా ఎన్నో పోషకాలను పొందవచ్చు. సోయా టోఫు, పెరుగు.. సోయా టోఫును కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. ఇందులో అత్యుత్తమ స్థాయి వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 ముఖ్యమైన అమైనో ఆమ్లాలు మనకు సోయా టోఫు ద్వారా లభిస్తాయి. అలాగే ఐరన్, క్యాల్షియం, మాంగనీస్ కూడా అధిక మొత్తంలో లభిస్తాయి. సోయా టోఫును తినడం వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలే ఉండదు. కనుక బరువు తగ్గడం తేలికవుతుంది. ఇందులో ఉండే ఐసో ఫ్లేవోన్స్ ఎముకలను, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే పెరుగును కూడా కోడిగుడ్లకు ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. ఇందులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. క్యాల్షియంను అధికంగా పొందవచ్చు. పెరుగును అత్యుత్తమ ప్రొ బయోటిక్ ఆహారంగా చెబుతారు. దీన్ని రోజూ తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ శక్తి పెరుగుతుంది. క్యాల్షియం వల్ల ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

### పప్పు దినుసులు, కినోవా..

పప్పు దినుసులు, బీన్స్‌ను కూడా కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయ ఆహారంగా పేర్కొనవచ్చు. వీటిల్లో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ప్రోటీన్లు సైతం అధికంగా లభిస్తాయి. ఐరన్, ఫోలేట్ వంటి పోషకాలను కూడా పొందవచ్చు. వీటిని తినడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఫోలేట్ వల్ల గర్భస్థ శిశువుకు మేలు జరుగుతుంది. గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారు. అలాగే కోడిగుడ్లను తినలేని వారు కినోవాను తీసుకోవచ్చు. ఇందులోనూ ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. అలాగే ఫైబర్, మెగ్నిషియం, ఐరన్ వంటి పోషకాలను సైతం పొందవచ్చు. కినోవాను తింటే శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. కినోవాలో ఉండే మెగ్నిషియం కారణంగా కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### పనీర్, అవిసె గింజలు..

కోడిగుడ్లను తినని వారికి పనీర్ కూడా చక్కని ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తింటున్నా కూడా హై క్వాలిటీ ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే క్యాల్షియం, విటమిన్ బి12 వంటి పోషకాలను సైతం పొందవచ్చు. పనీర్‌ను తినడం వల్ల శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే అవిసె గింజలను తింటున్న కూడా ఉపయోగం ఉంటుంది. వీటిని కూడా కోడిగుడ్లకు ప్రత్యామ్నాయ ఆహారంగా చెప్పవచ్చు. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి మెదడును, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరానికి కావల్సిన ఫైబర్‌ను అందిస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

# మీ కష్టార్జితానికి అధిక వడ్డీ కావాలా?

# అయితే ఈ బ్యాంక్‌లే బెస్ట్ ఆప్షన్!



60 ఏళ్లు పైబడిన వారికి సురక్షిత పెట్టుబడుల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉత్తమ ఎంపిక. కొన్ని బ్యాంకులు సీనియర్ సిటిజన్లకు 3 ఏళ్ల ఖీణలపై 8 శాతం వరకు వడ్డీని అందిస్తున్నాయి, ముఖ్యంగా ఉత్కర్ష్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు అగ్రస్థానంలో ఉన్నాయి. వార్షిక వడ్డీ రూ.1 లక్ష దాటితే ఆఋూ వర్తిస్తుంది. దేశంలో సురక్షిత పెట్టుబడుల కోసం చూస్తున్న సీనియర్ సిటిజన్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఖీణలు) మరోసారి ఆకర్షణీయ ఎంపికగా మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 3 సంవత్సరాల ఖీణలపై 8 శాతం వరకు వడ్డీ రేట్లను అందించడం విశేషం. ఈ అధిక వడ్డీ రేట్లు ప్రధానంగా రూ.3 కోట్ల వరకు ఉన్న డిపాజిట్లకు వర్తిస్తాయి. ప్రస్తుతం ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 8 శాతం వరకు వడ్డీని అందిస్తున్నాయి. దీంతో ఇవి మార్కెట్లో అత్యుత్తమ ఖీణ ఎంపికలలో ఒకటిగా నిలుస్తున్నాయి. అదే సమయంలో కొంచెం తక్కువ కానీ స్థిరమైన రాబడిని కోరుకునే వారికి కూడా పలు బ్యాంకులు మంచి అవకాశాలను అందిస్తున్నాయి. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సుమారు 7.7 శాతం వడ్డీని అందిస్తుండగా AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 7.6 శాతం, ఈక్విటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, స్లైస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సుమారు 7.5 శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. అయితే ఖీణలపై వచ్చే వడ్డీకి సంబంధించి పన్ను నిబంధనలను కూడా పరిగణనలోకి తీసుకోవడం అవసరం. ఒక సీనియర్ సిటిజన్ ఖీణల ద్వారా సంవత్సరానికి రూ.1 లక్షకు పైగా వడ్డీ సంపాదిస్తే, బ్యాంకులు ఆఋూను తగ్గిస్తాయి. ఇది అదనపు పన్ను కాకపోయినా, ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు సమయంలో సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. పన్ను భారాన్ని తగ్గించుకోవాలనుకునే వారికి ఫామ్ 15ఏ ఒక ఉపయోగకరమైన మార్గం. మొత్తం ఆదాయం పన్ను పరిధిలోకి రాకపోతే, ఈ ఫారం సమర్పించడం ద్వారా ఆఋూ కోతను నివారించవచ్చు. ముఖ్యంగా కొత్త పన్ను విధానం ప్రకారం రూ.12 లక్షల వరకు ఆదాయానికి మినహాయింపు ఉండడం సీనియర్ సిటిజన్లకు ఉపయుక్తంగా మారింది. మొత్తంగా ప్రస్తుత అధిక వడ్డీ రేట్ల నేపథ్యంలో ఖీణలు సీనియర్ సిటిజన్లకు స్థిరమైన, సురక్షిత పెట్టుబడి మార్గంగా నిలుస్తున్నాయి. అయితే పెట్టుబడి పెట్టే ముందు వడ్డీ రేట్లు, పన్ను నిబంధనలు, వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా పరిశీలించడం అవసరం.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి కేంద్రం బంపర్‌ఆఫర్..

# సబ్సిడీ పొడిగింపు.. మస్త్ డబ్బులు ఆదా..



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. పీఎం ఇ-డ్రైవ్ పథకం కింద అందిస్తున్న సబ్సిడీ గడువును పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ఎలక్ట్రిక్ టూవీలర్లపై రాయితీలను ఈ ఏడాది జూలై 31 వరకు, అలాగే ఇ-రిక్షా, ఇ-కార్టుల సబ్సిడీలను 2028 మార్చి 31 వరకు పొడిగించారు. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతిష్టాత్మక పీఎం ఇ-డ్రైవ్ పథకం కింద అందుతున్న రాయితీలను పొడిగిస్తున్నట్లు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ టూవీలర్ కొనుగోలుదారులకు ఈ నిర్ణయం పెద్ద ఊరటనివ్వనుంది. ఎలక్ట్రిక్ టూవీలర్లకు సబ్సిడీలను జూలై 31 వరకు పొడిగించారు. ఇ-రిక్షా, ఇ-కార్టులపై రాయితీలను ఏకంగా మార్చి 31, 2028 వరకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**లక్ష్యానికి మించి అమ్మకాలు గణాంకాలు ఇవే**

2024 అక్టోబర్ 1న ప్రారంభమైన ఈ పథకం ఆశించిన దానికంటే అద్భుతమైన ఫలితాలను సాధించింది. 1.4 మిలియన్ల ఎలక్ట్రిక్ టూవీలర్లను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఏకంగా 2.48 మిలియన్ల వాహనాలు అమ్ముడవ్వడం విశేషం. దీని కోసం కేటాయించిన రూ. 1,772 కోట్లలో ఇప్పటికే రూ.1,259.91 కోట్లు ఖర్చు చేశారు. త్రీ-వీలర్ల రికార్డ్ విభాగంలో కూడా లక్ష్యాన్ని మించి 1,62,981 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఇ-రిక్షా , ఇ-కార్ట్ విక్రయాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కేంద్రం ఈ విభాగంలో నిధుల కేటాయింపును రూ.192 కోట్ల నుంచి రూ. 50 కోట్లకు తగ్గించింది.

పీఎం ఇ-డ్రైవ్ ప్రత్యేకత ఏంటి?

పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కేంద్రం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. కేవలం టూవీలర్లు, త్రీవీలర్లు మాత్రమే కాకుండా ఇ-అంబులెన్సులు, ఇ-ట్రక్కులకు కూడా ప్రభుత్వం భారీగా రాయితీలు కల్పిస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యతరగతి ప్రజలకు ఎలక్ట్రిక్ వాహనాలు మరింత చేరువవుతున్నాయి. కాగా సబ్సిడీ గడువు పొడిగింపుతో కొత్తగా ఎలక్ట్రిక్ వాహనం కొనాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. ముఖ్యంగా టూవీలర్ల విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈవీ విప్లవానికి మరింత ఊతమివ్వనుంది.

# జ్యూవెలరీ షాప్ పెట్టాలంటే పెట్టుబడి ఎంత కావాలి?

# లాభనష్టాలు ఎలా ఉంటాయో తెలుసుకోండి!









దేశంలో బంగారానికి స్థిరమైన డిమాండ్ ఉన్నందున జ్యూవెలరీ వ్యాపారం లాభదాయకం. అయితే, రూ. 50 లక్షల నుండి రూ. 3 కోట్లకు పైగా భారీ పెట్టుబడి అవసరం. బంగారం కొనుగోలు, షాప్ ఖర్చులు ముఖ్యమైనవి. 5-15% లాభాలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, ధరల మార్పులు, దొంగతనాలు వంటి రిస్కులు ఉన్నాయి.

దేశంలో బంగారానికి ఉన్న స్థిరమైన డిమాండ్ కారణంగా జ్యూవెలరీ వ్యాపారం లాభదాయక రంగంగా కొనసాగుతోంది. అయితే ఈ వ్యాపారం ప్రారంభించడానికి గణనీయమైన పెట్టుబడి అవసరం అవుతుంది. నిపుణుల అంచనాల ప్రకారం ఒక చిన్న స్థాయి బంగారం జ్యూవెలరీ షాప్ ప్రారంభించాలంటే కనీసం రూ.50 లక్షల నుంచి రూ.1.5 కోట్లు వరకు పెట్టుబడి అవసరం అవుతుంది. మెట్రో నగరాల్లో లేదా పెద్ద షోరూమ్ స్థాయిలో వ్యాపారం ప్రారంభిస్తే ఈ మొత్తం రూ.3 కోట్లకు పైగా కూడా వెళ్లే అవకాశం ఉంది.

**1 / 5**

ఈ పెట్టుబడిలో ప్రధాన భాగం బంగారం కొనుగోలు ఖర్చుకే వెళ్తుంది. అదనంగా షాప్ అద్దె లేదా స్థలం కొనుగోలు, ఇంటీరియర్ డిజైన్, సెక్యూరిటీ వ్యవస్థలు, లైసెన్సులు, ఉద్యోగుల జీతాలు వంటి ఖర్చులు కూడా ఉంటాయి. ముఖ్యంగా భద్రతా చర్యలు, ఇన్సూరెన్స్ ఖర్చులు ఈ వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**2 / 5**

లాభాల విషయానికి వస్తే జ్యూవెలరీ షాప్‌లు సాధారణంగా 5 శాతం నుంచి 15 శాతం వరకు మార్జిన్ పొందే అవకాశం ఉంది. బంగారం ధరలు పెరిగే సమయంలో స్టాక్ విలువ కూడా పెరగడం వల్ల అదనపు లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే పెళ్లిళ్ల సీజన్, పండుగల సమయంలో అమ్మకాలు గణనీయంగా పెరుగుతాయి.

**3 / 5**

అయితే ఈ వ్యాపారంలో కొన్ని రిస్కులు కూడా ఉన్నాయి.



ముఖ్యంగా బంగారం ధరల మార్పులు వ్యాపారంపై ప్రభావం చూపవచ్చు. ధరలు పడిపోతే స్టాక్ విలువ తగ్గే ప్రమాదం ఉంటుంది. అదనంగా, దొంగతనాలు, మోసాలు, నకిలీ బంగారం సమస్యలు కూడా వ్యాపారానికి నష్టాన్ని కలిగించవచ్చు.

**4 / 5**

మొత్తంగా సరైన ప్రణాళిక, మార్కెట్ అవగాహన, భద్రతా చర్యలతో జ్యూవెలరీ వ్యాపారం స్థిరమైన ఆదాయం ఇచ్చే అవకాశమున్నప్పటికీ, ప్రారంభ పెట్టుబడి, రిస్కులను జాగ్రత్తగా అంచనా వేసి ముందుకు సాగడం అవసరం.

# గ్యాస్ సిలిండర్ పై ఈ అక్షరాలు మీకు కనిపించాయా..

# ఎక్స్‌పైరీ డేట్ ఎలా చెక్ చేసుకోవాలంటే.?




గ్యాస్ సిలిండర్లపై కనిపించే దీ-21 వంటి సంఖ్యలు గడువు తేదీలు కావు. అవి సిలిండర్ నాణ్యత పరీక్షల తేదీలను సూచిస్తాయి. ఖాళీ సిలిండర్‌ను పరీక్షించి, అది పాసైన తర్వాతే మళ్ళీ నింపుతారు. గడువు ముగిసిందని ఆందోళన చెందకుండా, వాస్తవాలను తెలుసుకోవడం ముఖ్యం. సమస్య ఉంటే 1906కు కాల్ చేయవచ్చు. గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసే ముందు దాని గడువు తేదీని తెలుసుకోవడం అత్యవసరం. సిలిండర్‌పై ఉన్న ప్రత్యేక కోడ్ ద్వారా గడువు తేదీని సులభంగా గుర్తించవచ్చు. ఈ కోడ్‌లోని అక్షరాలు సంవత్సరంలోని త్రైమాసికాలను సూచిస్తాయి, చివరి రెండు అంకెలు గడువు ముగిసే సంవత్సరాన్ని తెలుపుతాయి. మీ కుటుంబ భద్రతకు ఈ సమాచారం చాలా ముఖ్యం. మీ ఇంటికి వచ్చే గ్యాస్ సిలిండర్ భద్రతను తనిఖీ చేయడం చాలా ముఖ్యం. సిలిండర్ పైభాగంలో ఉండే మెటల్ స్ట్రిప్స్‌పై ఙూ-25 లేదా దీ-26 వంటి కోడ్ ముద్రించి ఉంటుంది. దీనిని అర్థం చేసుకోవడం చాలా సులభం.

కోడ్‌లోని మొదటి అక్షరం (ఙూ, దీ, జ, ఌ) సంవత్సరంలోని ఏ నెలల్లో నాణ్యత పరీక్ష జరగాలన్న దాన్ని సూచిస్తుంది:

A: జనవరి నుంచి మార్చి వరకు.

B: ఏప్రిల్ నుంచి జూన్ వరకు.

C: జూలై నుంచి సెప్టెంబర్ వరకు.

D: అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు.

అక్షరం పక్కన ఉండే రెండు అంకెలు సంవత్సరాన్ని సూచిస్తాయి. ఉదాహరణకు, ఒక సిలిండర్‌పై దీ-26 అని ఉంటే, అది 2026 సంవత్సరం, ఏప్రిల్ నుంచి జూన్ మధ్యలో నాణ్యత పరీక్షకు వెళ్లాల్సి ఉంటుందని అర్థం.

**ముఖ్యమైన విషయం: ఇది ఎక్స్‌పైరీ డేట్ కాదు!**

చాలా మంది దీనిని సిలిండర్ "గడువు ముగిసే తేదీ" (ఙుఇఙూఙతీఎ ఌఖ్వ) అని అనుకుంటారు, కానీ ఇది వాస్తవానికి "టెస్ట్ డ్యూ డేట్"(ఏవర్ ఌబవ ఌఖ్వ). అంటే ఆ తేదీ నాటికి సిలిండర్ పనితీరును మళ్ళీ పరీక్షించాల్సి ఉంటుంది. ఈ పరీక్షలో సిలిండర్ పాస్ అయితేనే దానిని మళ్ళీ గ్యాస్‌తో నింపుతారు. లేదంటే దానిని వినియోగం నుంచి తొలగిస్తారు.

**భద్రత కోసం చిట్కాలు:**

మీ సిలిండర్‌పై ఉన్న కోడ్ ప్రస్తుత సంవత్సరం కంటే తక్కువగా ఉంటే(ఉదాహరణకు ప్రస్తుతం 2026 అయి ఉండి, సిలిండర్‌పై దీ-24 అని ఉంటే), వెంటనే గ్యాస్ ఏజెన్సీని సంప్రదించండి. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ఆందోళన కలిగితే గ్యాస్ హెల్ప్‌లైన్ నంబర్ 1906 కు కాల్ చేయండి. రాష్ట్రాల వారీగా పారిశ్రామిక ఎల్‌పిజి కేటాయింపులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, పరిశ్రమల అవసరాల కోసం కోటాను 70 శాతానికి పెంచారు. ఇందులో స్టీల్, ఆటోమొబైల్ వంటి కీలక రంగాలకు ప్రాధాన్యత ఇస్తారు.

# లీటర్ డీజిల్‌కు రైలు ఎన్ని కిలోమీటర్లు వెళ్తుంది..?

# ఈ మైలేజ్ లెక్కలు తెలిస్తే నోరెళ్లబెడతారు..



సాధారణంగా వాహనాల మైలేజీని 'లీటరుకు ఎన్ని కిలోమీటర్లు అని లెక్కిస్తాం. కానీ భారతీయ రైల్వే విషయంలో ఈ లెక్క పూర్తిగా రివర్స్.. ఇక్కడ కిలోమీటరుకు ఎన్ని లీటర్ల డీజిల్ ఖర్చవుతుందో తెలిస్తే మీరు ముక్కున వేలేసుకుంటారు. రైలు ఇంజన్ ఇంధన వినియోగం వెనుక ఉన్న ఆసక్తికరమైన సైన్స్ గురించి తెలుసుకుందాం.. మనం కొత్తగా ఏ వాహనం కొన్నా మొదట అడిగే ప్రశ్న.. మైలేజీ ఎంత ఇస్తుంది?. పెట్రోల్ ధరలు సెంచరీ దాటిన ఈ రోజుల్లో ఒక్క రూపాయి ఆదా అయినా గొప్పే. అయితే రోజూ లక్షలాది మందిని గమ్యస్థానాలకు చేర్చే భారతీయ రైల్వే ఇంజన్ల మైలేజీ గురించి ఎప్పుడైనా ఆలోచించారా ఒక లీటరు డీజిల్‌తో రైలు ఎన్ని కిలోమీటర్లు వెళ్తుందో తెలిస్తే మీరు ఆశ్చర్యపోవాల్సిందే..

**రైలు మైలేజీని ప్రభావితం చేసే అంశాలు**

కార్లకు ఉన్నట్లే రైళ్లకు కూడా ఒకే రకమైన మైలేజీ ఉండదు. ఇది ప్రధానంగా కొన్ని అంశాలపై ఆధారపడి ఉంటుంది..

**రైలులోని కోచ్‌ల సంఖ్య.**

**రైలు మోసే మొత్తం బరువు.**

**ప్రయాణించే మార్గం**

**ట్రాఫిక్ సిగ్నల్స్, వాతావరణం.**

**లీటరుకు కిలోమీటర్లు కాదు.. కిలోమీటరుకు లీటర్లు**

సాధారణంగా వాహనాల మైలేజీని లీటరుకు ఎన్ని కిలోమీటర్లు అని కొలుస్తాం. కానీ రైలు విషయంలో ఇది రివర్స్. ఇక్కడ కిలోమీటరుకు ఎన్ని లీటర్ల డీజిల్ ఖర్చవుతుందో లెక్కిస్తారు. ప్యాసింజర్ రైలు: 12 కోచ్‌లు ఉన్న ప్యాసింజర్ రైలు 1 కిలోమీటరులి ప్రయాణించడానికి సుమారు 6 లీటర్ల డీజిల్ తాగుతుంది. అంటే కేవలం ఒక లీటరు డీజిల్‌తో ఇది కేవలం 180 నుండి 200 మీటర్లు మాత్రమే వెళ్లగలదు.ఎక్స్‌ప్రెస్ రైలు: అదే 12 కోచ్‌లు ఉన్న ఎక్స్‌ప్రెస్ లేదా సూపర్‌ఫాస్ట్ రైలు అయితే 1 కిలోమీటరుకు 4.5 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది. అంటే లీటరుకు సుమారు 230 మీటర్ల దూరం ప్రయాణిస్తుంది.

**నెమ్మదిగా వెళ్లే ప్యాసింజర్ రైలుకే ఎక్కువ ఖర్చు..**

**ఎందుకు?**

సాధారణంగా వేగంగా వెళ్తే ఇంధనం ఎక్కువ ఖర్చవుతుందని మనం అనుకుంటాం. కానీ రైళ్ల విషయంలో అది తప్పు. ప్యాసింజర్ రైళ్లు ప్రతి చిన్న స్టేషన్‌లోనూ ఆగుతాయి. రైలును ఆపడానికి బ్రేకులు వేయడం, మళ్లీ సున్నా నుండి వేగాన్ని అందుకోవడానికి ఇంజన్‌పై విపరీతమైన ఒత్తిడి పడుతుంది. దీనివల్ల ఇంధనం ఎక్కువ వృధా అవుతుంది. అదే ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఒకే వేగంతో నిరంతరాయంగా ప్రయాణించడం వల్ల ఇంధనం ఆదా అవుతుంది.

**సరుకు రవాణా రైళ్ల పరిస్థితి ఏంటి?**

వందలాది టన్నుల బరువును మోసుకెళ్లే గూడ్స్ రైళ్ల మైలేజీ ఇంకా తక్కువగా ఉంటుంది. కోచ్‌ల సంఖ్య పెరిగే కొద్దీ, లోడ్ ఎక్కువయ్యే కొద్దీ మైలేజీ గణనీయంగా తగ్గిపోతుంది. ఒక అంచనా ప్రకారం, భారీ లోడ్‌తో వెళ్లే గూడ్స్ రైలు ఒక కిలోమీటరుకు దాదాపు 8 నుండి 10 లీటర్ల డీజిల్‌ను వినియోగించవచ్చు.

**మరిన్ని ఆసక్తికరమైన నిజాలు:**

స్టార్టింగ్ కష్టం: ఒక రైలు ఇంజన్‌ను స్టార్ట్ చేయడానికి సుమారు 25 లీటర్ల డీజిల్ ఖర్చవుతుందని అంటారు. అందుకే రైల్వే యార్డుల్లో ఇంజన్లను తరచుగా ఆపకుండా ఉంచుతారు. ట్యాంక్ కెపాసిటీ: ఒక రైలు ఇంజన్ డీజిల్ ట్యాంక్ సామర్థ్యం సుమారు 5,000 నుండి 6,000 లీటర్ల వరకు ఉంటుంది. ఎలక్ట్రిక్ రైళ్లు: ప్రస్తుతం భారతీయ రైల్వే డీజిల్ ఇంజన్ల స్థానంలో ఎలక్ట్రిక్ ఇంజన్లను ప్రవేశపెడుతోంది. ఇది ఇంధన ఖర్చును భారీగా తగ్గించడమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు చేస్తోంది.

## పెట్రోల్ బంక్ కింద ఎంత పెట్రోల్ ఉంటుంది..?

## భూగర్భ ట్యాంకుల రహస్యం ఇదే..



మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సెగలు పుడుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్ బంకులకు వాహనదారులు పోటెత్తుతున్నారు. ఈ క్రమంలో ఒక ప్రశ్న అందరిలో తలెత్తుతుంది. అసలు పెట్రోల్ బంకులో ఉన్న ట్యాంకర్‌లో ఎంత పెట్రోల్ ఉంటుంది..ఎన్ని రోజులకు వస్తుంది. ఈ విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభ భయాలను రేకెత్తిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతల ప్రభావం గ్యాస్, చమురు సరఫరాపై పడుతుందన్న వార్తలతో సామాన్యుల్లో ఆందోళన మొదలైంది. సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాల వల్ల అనేక రాష్ట్రాల్లో ప్రజలు పెట్రోల్ పంపుల వద్దకు పోటెత్తుతున్నారు. అయితే దేశంలో ఇంధన కొరత లేదని, కేవలం భయాందోళనతో అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే బంకుల వద్ద నిల్వలు త్వరగా అయిపోతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఒక పెట్రోల్ పంపులో ఎంత నిల్వ ఉంటుంది?

చాలామందికి ఉండే సందేహం.. ఒక పెట్రోల్ బంకులో ఎన్ని లీటర్ల పెట్రోల్ లేదా డీజిల్ నిల్వ ఉంటుంది పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ ప్రమాణాల ప్రకారం.. సాధారణంగా భూగర్భ ట్యాంకుల సామర్థ్యం 15,000 నుండి 45,000 లీటర్ల వరకు ఉంటుంది. జాతీయ రహదారులు, మహానగరాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి అక్కడ పెద్ద ట్యాంకులు ఉంటాయి. చిన్న పట్టణాలు, గ్రామాల్లో తక్కువ సామర్థ్యం గల ట్యాంకులు ఉంటాయి. నిరంతరాయ సరఫరా కోసం ప్రతి బంకులో వారి సగటు అమ్మకాలకు కనీసం 3 రోజులకు సరిపడా నిల్వను ఎల్లప్పుడూ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.

సరఫరా వ్యవస్థ ఎలా పనిచేస్తుంది

ప్రభుత్వ రంగ చమురు కంపెనీలైన వంటివి పెట్రోలియం నియమాలు 2002 ప్రకారం పనిచేస్తాయి. రిఫైనరీల నుండి బంకులకు ఇంధనాన్ని తరలించడానికి 12,000 నుండి 20,000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకర్లను ఉపయోగిస్తారు. 25,000 లీటర్ల కంటే ఎక్కువ ఇంధనాన్ని నిల్వ చేయాలంటే ప్రభుత్వ ప్రత్యక్ష లైసెన్స్ తప్పనిసరి.

ప్రభుత్వ విజ్ఞప్తి

సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మి ప్రజలు కంగారు పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంధన సరఫరా గొలుసులో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది.



# 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్!

మెగా-అల్లు ట్యాగ్ తో వెండి తెరకు పరిచయమైన అల్లు అర్జున్ చిత్ర పరిశ్రమలో ఎలా ఎదిగాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎంత బ్యాక్ గ్రౌండ్ ఉన్నా? ట్యాలెంట్ లేనిది పైకి రాలేదు. బ్యాకప్ అన్నది ఎంట్రీ కార్డుగా వినియోగించుకుని కష్టపడి పైకొచ్చిన నటుడు బన్నీ. నేడు బన్నీ గ్లోబల్ స్థాయిలో ఐకాన్ స్టార్ గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. సరిగ్గా 2003 మార్చి 28న గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయమైన బన్నీ 2026 మార్చి 28 నాటికి విజయ వంతంగా 23 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో బన్నీ కేవలం నటుడిగానే కాదు. తనదైన స్టైల్, డ్యాన్స్ , మేనరిజమ్స్‌తో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేశారు. ూాశ్రీంశీ =ఝుఌ - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! ూాఌజవతీఅంవఎవత్ ఆరంభంలో విమర్శలు ఎదురైనప్పటికీ సుకుమార్ దర్శకత్వంలో రిలీజ్ అయిన ఆర్య చిత్రంతో అల్లు అర్జున్ కెరీర్ మలుపు తిరిగింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం బన్నీని యూత్ ఐకాన్‌గా మార్చేసింది. అక్కడి నుండి బన్నీ, దేశముదురు, పరుగు వంటి చిత్రాలతో మాస్ , క్లాస్ ఆడియన్స్‌కు దగ్గరయ్యారు. ముఖ్యంగా డ్యాన్స్‌లో ఆయన చేసే ప్రయోగాలు తెలుగు సినిమా స్థాయిని పెంచాయి అనడంలో అతిశయోక్తి లేదు.ప్రతి సినిమాకు తనను తాను మలుచుకోవడం బన్నీ ప్రత్యేకత. వేదం-లో కేబుల్ రాజుగా,-రుద్రమదేవిలిలిలో గోన గన్నారెడ్డిగా బన్నీ నటనలో వైవిధ్యంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? స్టైలిష్ స్టార్ నుండి -ఐకాన్ స్టార్-గా మారే క్రమంలో ఆయన ఎంచుకున్న కథలు, పాత్రలు ఆయనలోని పరిణతిని చాటి చెప్పాయి. -రేసు గుర్రం, సరైనోడు, అల వైకుంఠపురములో వంటి బ్లాక్‌బస్టర్లు బన్నీని టాలీవుడ్ టాప్ లీగ్‌లో నిలబెట్టాయి. అల్లు అర్జున్ కెరీర్‌లో పుష్ప: ది రైజ్ ఒక మైలురాయి. ఈ చిత్రంతో ఆయన క్రేజ్ దేశ సరిహద్దులు దాటింది. తగ్గేదే లే అనే డైలాగ్ గ్లోబల్ సెన్సేషన్‌గా మారింది. ఉత్తమ నటుడిగా పుష్పరాజ్ పాత్రతో జాతీయ అవార్డు అందుకున్న మొదటి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించాడు. తెలుగు సినిమా కీర్తిని దశదిశలా వ్యాపింపజేశాడు. బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! పుష్ప 2: ది రూల్ కూడా రికార్డుల వేటను కొనసాగిస్తూ ఆయన బాక్సాఫీస్ స్టామినాను మరోసారి నిరూపించింది. ఆ చిత్రం ఏకంగా 1800 కోట్ల వసూళ్లను సాధించి రికార్డు పరంగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెండవ చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం బన్నీ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో గ్లోబల్ స్థాయిలో ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే గనుక బన్నీ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ రీచ్ అవుతుంది. బన్నీ తదుపరి చిత్రాల ప్రణాళిక కూడా అంతే స్ట్రాంగ్ ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న 23 చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. ూాశ్రీంశీ =ఝుఌ - ధురంధర్ 2: నిజమైన రికార్డులేనా? మ్యానిపులేషనా? అలాగే సందీప్ రెడ్డి వంగా, ఆదిద్యధర్ వంటి సంచలన దర్శకుల్ని లైన్ లో పెడుతున్నాడు. అలాగేసుకుమార్ తో -పుష్ప 3: ది రాంపేజ్ కోసం రెడీ అవుతున్నాడు. ఈ చిత్రాన్ని 2029లో పట్టాలెక్కించాలన్నది ప్లాన్ .23 ఏళ్ల ఈ సుదీర్ఘ ప్రయాణంలో బన్నీ సాధించిన విజయాలు కేవలం ఆరంభం మాత్రమే. నటుడిగా ప్రపంచ సినిమాను శాషించే స్థాయికి చేరుకోవాలన్నది బన్నీ లక్ష్యం. ఆ సాధన దిశగా ప్రణాళిక సిద్దం చేసుకుంటున్నాడు.నటుడిగానే కాదు బన్నీ వ్యక్తిత్వం కూడా ఎంతోమందికి ఆదర్శం. క్రమశిక్షణ, కఠిన శ్రమ , అభిమానుల్లో ఆయనకు ఉన్న గౌరవం ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో ఒకరిగా రికార్డు ఉంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ లోనూ బన్నీ అగ్రగామిగా కొనసాగుతున్నాడు.




# సమ్మర్ 2026 రిలీజ్ క్యాలెండర్ మార్పులు!

**వరుసగా రిలీజ్ అవుతోన్న చిత్రాలు ఓవైపు అయితే? షూటింగ్ పనుల్లో జాప్యం, ఇతర కారణాల వల్ల పలు అగ్ర హీరోల చిత్రాల విడుదల తేదీలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి.**

2026 వేసవి టాలీవుడ్‌కు కీలకంగా మారింది. వరుసగా రిలీజ్ అవుతోన్న చిత్రాలు ఓవైపు అయితే? షూటింగ్ పనుల్లో జాప్యం, ఇతర కారణాల వల్ల పలు అగ్ర హీరోల చిత్రాల విడుదల తేదీలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్పులు ప్రేక్షకుల ఆసక్తిని పెంచడమే కాదు. బాక్సాఫీస్ వద్ద నెలకొనే పోటీని కూడా ప్రభావితం చేస్తున్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న భారీ చిత్రం



-పెద్ది- విడుదల తేదీ మారిన సంగతి తెలిసిందే. తొలుత మార్చి 27న భారీ ఎత్తున విడుదల కావాల్సిన చిత్రమిది. కానీ ఇప్పుడీ చిత్రం ఏప్రిల్ 30కి వాయిదా పడింది. ూాశ్రీంశీ =ఝుఌ - 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూాఌజవతీఅంవఎవత్ ఆ తేదీనా రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందిగ్దత ఉంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉండటంతో, నిర్మాతలు విడుదల తేదీని ఎంచుకోవడంలో గందరగోళానికి గురవుతున్నారు. అలాగే నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న -ది పారడైస్- కూడా రిలీజ్ రేసులో వెనక్కి తగ్గింది. తొలుత మార్చిలో విడుదల కావాల్సిన యాక్షన్ థ్రిల్లర్ ని ఆగస్టు 21 వాయిదా వేసారు. ప్రేక్షకులకు నాణ్యమైన సినిమాను అందించాలన్న ఉద్దేశంతోనే ఎక్కడా రాజీ పడకుండా పని చేస్తున్నారు. కన్నడ స్టార్ యష్ కథానాయకుడిగా నటిస్తోన్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ -టాక్సిక్' కూడా సమ్మర్ చివరికి వెళ్లింది. ూాశ్రీంశీ =ఝుఌ - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! అంతర్జా తీయంగా తలెత్తిన అనివార్య పరిస్థితుల నేపథ్యంలో మార్చిలో రిలీజ్ అవ్వాల్సిన చిత్రాన్ని జూన్ 4కి వాయిదా వేసారు. ఈ సినిమా గ్లోబల్ రిలీజ్ కోసం మేకర్స్ ప్లాన్ చేస్తుండటంతో విడుదల తేదీ వాయిదా పడటం అనివార్యమైంది. అలాగే మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న భారీ సోషియో-ఫాంటసీ చిత్రం -విశ్వంభర- విషయంలో కూడా ఇలాంటి మార్పులే కనిపిస్తున్నాయి. తొలుత వేసవిలో విడుదల కావాల్సిన చిత్రం జూలై నెలలో విడుదల కావడానికి సిద్ధమవుతోంది. భారీ వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతుండటంతో సినిమాను మరింత మెరుగ్గా అందిం చేందుకు నిర్మాతలు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా జూలై లో రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ూాశ్రీంశీ =ఝుఌ - శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? ఈ విడుదల తేదీల మార్పులు పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీని పెంచుతున్నాయి. ఒక సినిమాతో మరొకటి పోటీ పడకుండా బాక్సాఫీస్ వద్ద ప్రతి సినిమాకు తగినంత గ్యాప్ ఉండేలా చూసుకోవడం నిర్మాతల వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా చేయడం వల్ల థియేటర్లలో ప్రేక్షకులు వరుసగా సినిమాలను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మొత్తానికి 2026 సమ్మర్ బాక్సాఫీస్ ఒక క్రమ పద్ధతిలో సాగేలా కనిపిస్తోంది. ఈ గ్యాప్ లో చాలా చిన్న సినిమాలు రిలీజ్ కానున్నాయి. వాటిని తక్కువగా అంచనా వేయడానికి లేదు. కంటెంట్ ఉంటే కటౌట్ తో పని లేకుండా ఆదరణకు నోచుకుంటున్నాయి.

# నాన్న కల కోసం హీరోయిన్ గా!

సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు డాక్టర్లో? ఇంజనీర్లో? కావాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. ముఖ్యంగా సినిమా రంగుల ప్రపంచం అంటే ఒక రకమైన భయం, అభద్రతా భావం ఉండటం సహజం. కానీ నటి మాళవిక నాయర్ విషయంలో కథ పూర్తిగా భిన్నం. తన తండ్రి కన్న కలనే తన శ్వాసగా మార్చుకుని నేడు టాలీ వుడ్‌లో ప్రతిభావంతమైన నటిగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమా నేపథ్యం లేకపోయినప్పటికీ మాళవిక తండ్రికి వెండితెరపై మెరవాలనే బలమైన కోరిక ఉండేది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన నటుడు కాలేకపోయారు. 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూాఌజవతీఅంవఎవత్ అయితే తనలో మిగిలిపోయిన ఆ అసంతృప్తిని తన కుమార్తె విజయంలో వెతుక్కున్నారు. తండ్రి ఆశయాన్ని కుమార్తెపై బలవంతంగా రుద్దకుండా ఆమెలోని నటన పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఆమెను ప్రోత్సహించి సరైన మార్గంలో నడిపించారు. చాలామంది తల్లిదండ్రులు సినిమా అంటే వద్దు అని వారించే ఈ రోజుల్లో, మాళవిక తండ్రి ఆమెకు వెన్నుముకగా నిలిచారు. కేరళకు చెందిన బ్యూటీ తెలుగులో -ఎవడే సుబ్రహ్మణ్యం-, -కల్యాణ వైభోగమే- విజేత సహా దాదాపు పది సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి గర్వపడేలా కెరీర్‌ను నిర్మించుకుంటుంది. ూాశ్రీంశీ =ఝుఌ - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. బయటి వ్యక్తులకు సినిమా గ్లామర్ కనిపిస్తుంది కానీ దాని వెనుక ఉండే శ్రమ, ఒత్తిడి మాళవిక తండ్రికి తెలుసు. అందుకే ఆమె చదువును దెబ్బతినయకుండా సినిమా రంగంలో మెళ కువలు నేర్చుకునేలా ఆయన జాగ్రత్త పడ్డారు. తన తండ్రి తనపై ఉంచిన నమ్మకమే తనను ఈ స్థాయికి చేర్చిందని మాళవిక పలు ఇంటర్వ్యూల్లో ఎమోషనల్‌గా చెప్పుకొచ్చారు. అలాగే అమ్మడు చదవుల్లోనూ మంచి బ్రిలియంట్. పుస్తకాల పురుగు. తనకంటూ ప్రత్యేకమైన లైబ్రరీ కూడా ఉంది. చదవడం కోసమే గంటల పాటు సమయాన్ని కేటాయిస్తుంది. ూాశ్రీంశీ =ఝుఌ - శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? ఎవరికైనా చదవమంటే బోర్ కొడుతుంది. కానీ మాళవికను చదవుకోమంటే? ఆ చదువుకే చిరాకు పుట్టించేలా చదువుతుతుందిట. నేటి తరానికి మాళవిక నాయర్ ప్రయాణం చక్కని ఉదాహరణ. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పిల్లల కృషి తోడైతే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆమె నిరూపించారు. తన తండ్రి కన్న కలని సాకారం చేయడమే కాకుండా తనదైన సహజ సిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లోస్థానాన్ని పదిలం చేసుకుంటుంది. త్వరలో -బైకర్- సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో అమ్మడు శర్వానంద్ కు జోడీగా నటించింది. ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. అలాగే పాన్ ఇండియా లో రిలీజ్ అయిన -కల్కి 2898-లో కూడా మాళవిక నటించింది. -కల్కి 2- లో కూడా మాళవిక పాత్ర ఉంటుందని నమ్ముతుంది. ఎందుకంటే తనలో ట్యాలెంట్ గుర్తించి తొలుత అవకాశం ఇచ్చింది నాగ్ అశ్విన్. అప్పటి నుంచి నాగీ తన ప్రతీ సినిమాలోనూ భాగం చేస్తున్నారు.

# శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం -పెద్ది- కోసం సిద్ధం చేసిన -బీస్ట్ లుక్- ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఒక గ్రామీణ క్రికెటర్ గా టీజర్, పోస్టర్లలో కనిపించిన చరణ్ పహిల్వాన్ గా మారడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇటీవల బర్త్ డే సందర్భంగా విడుదలైన కొత్త టీజర్ లో పెద్ది బీస్ట్ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. కుస్తీలు పడుతూ, మట్టి అఖారాలో పహిల్వాన్‌గా చెలరేగిపోయే ఈ రఫ్ అండ్ టఫ్ లుక్ సాధించడం అంత సులభం కాదు. దీనికోసం చరణ్ గత ఎనిమిది నెలలుగా ప్రతిరోజూ తెల్లవారుజామున 5:30 గంటలకే నిద్రలేచి.. అత్యంత కఠినమైన శిక్షణతో పాటు అపారమైన క్రమశిక్షణను అనుసరించారని తెలిసింది. 5 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! చరణ్ ఈ అద్భుతమైన శరీరాకృతిని కేవలం శాఖాహారం తోనే సాధించాడనేది మరో సెన్సేషన్. ఇటీవలి కాలంలో అతడు ఏ వేదికపై చూసినా అయ్యప్ప స్వామి మాల ధరించి కనిపించారు. అంటే దీక్షలో ఉండి శాఖాహారం తీసుకుంటూనే ఇది సాధించారన్నమాట. ఇది నిజంగా ఆశ్చర్యకరమైన ఫలితం. అలాగే ఈ వ్యాయామంలో -గద-ను ఎక్కువగా ఉపయోగించారని తెలిసింది. ఈ గదను ముగ్ధార్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక బరువైన చెక్క. టీజర్ లో చూపించినట్టు గదను తిప్పుతూ అతడు పోరాట సన్నివేశంలో కనిపిస్తారని అర్థమవుతోంది. ూాశ్రీంశీ =ఝుఌ - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! సాధారణంగా భారీ కండలు పెంచాలంటే మాంసాహారం తప్పనిసరి అనే అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. కానీ చరణ్ కేవలం శాఖాహారంతోనే ఈ స్థాయి ఫిజిక్ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. రసాయనాలతో కలుషితమైన పౌల్ట్రీ ఫుడ్ లేదా రసాయన మాంసాహారం వంటి విషాన్ని పక్కన పెట్టి.. ప్రకృతి సిద్ధమైన కాయగూరలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలతోనే ఇదంతా సాధ్యమని నిరూపించారు. ఆరోగ్యకరమైన భోజనంతో కూడా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో బాడీని బిల్డ్ చేయవచ్చని చరణ్ చాటిచెప్పారు. బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! చాలా మంది స్టార్లు వెజిటేరియన్లు: గతంలో బాలీవుడ్ స్టార్లు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, వివేక్ ఒబెరాయ్ వంటి వారు కూడా శాఖాహారులుగా ఉంటూనే తమ కండలను పెంచి ఫిట్ నెస్ పై అవగాహన కల్పించారు. ఇప్పుడు చరణ్ కూడా అదే బాటలో పయనిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. హార్మోన్ ఇంజెక్షన్ లతో నిండిన మాంసాహారం కంటే, స్వచ్ఛమైన శాఖాహారం ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తుందని నిరూపణ అవుతోంది. క్రమశిక్షణ కలిగిన జీవనశైలి ఉంటే ఏదైనా సాధ్యమని చరణ్ -పెద్ది- లుక్ ద్వారా స్పష్టమవుతోంది. సినిమాలో చరణ్ పాత్ర తొలుత క్రికెట్ నేపథ్యంతో పరిచయమైనా.. తాజా దృశ్యాలు ఆయన కుస్తీ పడుతున్న శిక్షణను వెల్లడిస్తున్నాయి. ఏప్రిల్ 30న పెద్ది విడుదల కానుంది. ఇప్పటికే ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు ప్రపంచవ్యాప్తంగా చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. చరణ్ పడ్డ కష్టం తెరపై ప్రతిఫలిస్తోంది. గత ఫెయిల్యూర్ నుంచి బయటపడేంతగా బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయాన్ని నమోదు చేస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com